జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 58 | హైదరాబాద్, మే 14 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



36 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర సృష్టించిన కాంగ్రెస్

## కర్ణాటకలో..

# కాంగ్రెస్‌కే పట్టం..

బెంగళూరు: కర్ణాటకలో 36 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ భారీ విజయం సాధించింది. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ 1989లో 224 నియోజకవర్గాలకుగాను 178 స్థానాలు ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించింది. 1999లో 132 స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రదర్శన పేలవంగా సాగింది. ఇదిగో ఇప్పుడు మూడున్నర దశాబ్దాల తర్వాత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 136 స్థానాలు దక్కడం విశేషం. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో 224 నియోజకవర్గాలకుగాను అంచనాలకు మించి 136 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. అధికార బీజేపీకి ఈ ఎన్నికల ఫలితాలు ఊహించని షాక్ ఇచ్చాయి. దక్షిణాదిన ఆ పార్టీ అడ్రస్ గల్లంతయింది. కాంగ్రెస్ విజయయాత్రలో బీజేపీ, జేడీఎస్ కంచుకోటలు తునాతునకలయ్యాయి. ముఖ్యమంత్రి పదవి రేసులో ఉన్న కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ రామనగర జిల్లాలోని కనకపురలో లక్ష ఓట్లకుపైగా మెజారిటీతో ఘన విజయం అందుకున్నారు. మైసూరులోని వరుణలో మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఘన విజయం నమోదు చేశారు. ఒకదశలో వరుణలో ఆయన గెలుపు ఈసారి కష్టమని గట్టిగా వినిపించింది. ఆయనపై బీజేపీ గృహ వసతి శాఖ మంత్రి సోమణ్ణను రంగంలోకి దించినా ఫలితం లేకపోయింది. ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్న మల్లికార్జున ఖర్గేకు కర్ణాటక ఫలితాలు కొండంత బలాన్నిచ్చాయి. సొంత రాష్ట్రంలో పార్టీకి అధికారం దక్కేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తద్వారా అధిష్టానం పెద్దల దృష్టిలో ఖర్గే స్థానం మరింత పదిలమైంది.

**లింగాయత్ ఓటు బ్యాంకు కొల్లగొట్టిన కాంగ్రెస్**

బీజేపీకి కొండంతగా అండగా ఉన్న లింగాయత్ ఓటు బ్యాంకు కాంగ్రెస్ వైపు మళ్లింది. లింగాయత్‌లు నిర్ణాయక సంఖ్యలో ఉన్న 69 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఏకంగా 46 స్థానాలను కైవసం చేసుకుంది. అలాగే వక్కలిగల ప్రాబల్యం అధికంగా ఉన్న 51 నియోజకవర్గాలకుగాను 27 నియోజకవర్గాలను తన ఖాతాలో వేసుకుంది. ఎస్సీల ప్రాబల్యం అధికంగా ఉన్న 37 నియోజకవర్గాలకు గాను 22 నియోజకవర్గాలు, ఎస్టీల ప్రాబల్యం అధికంగా ఉన్న 15 నియోజకవర్గాలకుగాను 14 స్థానాలను కైవసం చేసుకుంది. ఎన్నికల సమయంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్ల వర్గీకరణ, లింగాయత్, వక్కలిగలకు రిజర్వేషన్ల పెంపు వంటి అంశాల ప్రభావం బీజేపీకి ఏమాత్రం దక్కకపోవడం గమనార్హం.

**నేడు సీఎల్పీ సమావేశం**

కాంగ్రెస్ ఘన విజయం నేపథ్యంలో పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సూచన మేరకు పార్టీ సీనియర్ నేతలంతా బెంగళూరులో శనివారం రాత్రి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎన్నికపై కసరత్తు చేస్తారు. ఏకాభిప్రాయ సాధన ఆధారంగా సీఎంను ఎంపిక చేయాలా..? లేదా అధిష్టానం సూచన మేరకు ముందుకు సాగాలా..? అనే అంశంపై చర్చ జరుగనుంది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఆదివారం జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారంలోగా నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తారని పేర్కొన్నారు.

### కర్నాటక ఫలితాలపై స్పందించిన తెలంగాణ నాయకులు..

# 'కేరళ స్టోరీ' విఫలమైందంటూ సెటైర్లు



హైదరాబాద్: కర్నాటలో కాంగ్రెస్ సంపూర్ణ మెజార్టీ సాధించి అధికారాన్ని చేజిక్కించుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తూ కన్నడ ప్రజలు ఇచ్చి స్పష్టమైన మెజార్టీని ప్రశంసిస్తూ పలువురు రాజకీయపార్టీల నేతలు ట్వీట్లు చేశారు. ఇటు తెలంగాణ నేతలు కూడా ఈ ఫలితాలపై రియాక్ట్ అయ్యారు. కర్నాటక ఫలితాలపై కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి కంగ్రాట్స్ చెప్పిన మంత్రి కేటీఆర్..కర్ణాటక ప్రజలను రంజింప చేయడంలో 'కేరళ స్టోరీ' విఫలమైందన్నారు. ఈ ఫలితాల ప్రభావం తెలంగాణపై ఉండదన్నారు. విద్వేష పూరిత రాజకీయాలను వ్యతిరేకించిన కర్ణాటక ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ.. హైదరాబాద్, బెంగళూరుల మధ్య ఆరోగ్యకర పోటీ నెలకొనాలని ఆకాంక్షించారు. ఇక కర్నాటకలో కాంగ్రెస్ విజయఢంకా మోగించడంతో గాంధీభవన్‌లో సందడి వాతావరణం నెలకొంది. అదే స్ఫూర్తిని తెలంగాణలోనూ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. బీజేపీ మత రాజకీయాలను కర్నాటక ప్రజలు తిరస్కరించారని, కేసీఆర్ ఎత్తుగడలను కర్నాటక ప్రజలు చిత్తు చేశారన్నారు రేవంత్ రెడ్డి. అలాగే కర్నాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణపై ఎలాంటి ప్రభావం చూపవు అంటూ.. మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సౌత్ గ్రూప్ పేరిట కుట్ర పన్నిన బీజేపీ.. సౌత్‌లో తుడిచి పెట్టుకుపోయిందన్నారు మంత్రి శ్రీనివాస్ గౌడ్. కేసులు, బెదిరింపులకు కర్నాటక ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఓ కల అని ఈ ఫలితాలు ఇక్కడ ఎలాంటి ప్రభావం చూపవన్నారు శ్రీనివాస్ గౌడ్. ఇక దక్షిణాది నుంచే బీజేపీ పతనం ప్రారంభమైందని మంత్రి హరీష్ రావు సెటైర్లు వేశారు. బీజేపీకి ప్రతి చోటా ఇలాంటి ఫలితాలే ఎదురవుతాయని ట్వీట్ చేశారు. తెలంగాణలో BJPకి డిపాజిట్లు వస్తే గొప్ప అంటూ చురకలంటించారు. కర్నాటకలో గ్రాండ్ విక్టరీ సాధించిన కాంగ్రెస్‌కు అభినందనలు తెలిపారు.

# పొరపాట్లు చేశాం... సరిదిద్దుకుంటాం..

### కర్నాటక ఓటమిపై కిషన్ రెడ్డి



న్యూ ఢిల్లీ : కర్ణాటక ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా కర్ణాటకలో ప్రధాని మోడీపై విపరీతమైన అభిమానం చూపారని, కానీ స్థానికంగా ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేసిందన్నారు. తాము కొన్ని పొరపాట్లు చేశామని, కానీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను సాధిస్తామన్నారు. కనీసం 80 శాతం వరకు కర్ణాటకలో సీట్లను సాధిస్తామన్నారు. ఇక్కడ చేసిన పొరపాట్ల కారణంగా తెలంగాణలో కూడా తమకు వ్యతిరేకత ఉంటుందని కొందరు భావిస్తున్నారని, మాకేంటే బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎన్నో పొరపాట్లు చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పొరపాట్ల కారణంగా తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు.

## తెలంగాణ ఘనకీర్తిని చాటేలా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు : కేసీఆర్



హైదరాబాద్: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లలోనే దేశానికే ఆదర్శంగా పాలన కొనసాగిస్తూ.. పదో వసంతంలో అడుగుతున్నపెడుతున్నది. ఈ చారిత్రక సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను వైభవోపేతంగా, ఘనంగా జరుపాలని సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఉత్సవాలు తెలంగాణ సమాజం ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఘనకీర్తిని దశదిశలా చాటేలా.. ప్రతి హృదయం ఉప్పొంగేలా పండుగ వాతావరణంలో నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్థాయి నుంచి రాజధాని హైదరాబాద్ వరకు జూన్ 2 నుంచి 21 రోజుల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉత్సవాల నిర్వహణపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహణ విధివిధానాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సచివాలయంలో తొలి రోజు ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అదే రోజులు రాష్ట్ర మంత్రులు వారివారి జిల్లా కేంద్రంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడుతారు.

**అన్ని రంగాల్లో అత్యద్భుతంగా ఫలితాలు సాధించాం..**

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని 2023 జూన్ 2 నాటికి, తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని 10 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం.

# రోజూ సచివాలయానికి కెసిఆర్

### చక చకా క్లీయరవుతున్న ఫైల్స్..



హైదరాబాద్, : కొత్త పరిపాలనా సౌధంలో సరికొత్తగా పాలన కొత్త పుంతలు తొక్కుతోంది. నూతన సచివాలయంలో పాలనా వేగం పెరుగుతోంది. తాజాగా సీఎం కేసీఆర్ పాలనపై దృష్టి కేంద్రీకరించారు. పెండింగ్ దస్త్రాల క్లీయరెన్స్‌కు సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎన్నికల ఏడాదిలో అన్ని హామీల అమలులో భాగంగా పెండింగ్ ఫైల్స్‌ను దుమ్ముదులిపే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. ఇందులో భాగంగా కొత్త సచివాలయానికి ప్రతీరోజూ విచ్చేసి వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అన్ని ప్రభుత్వ శాఖలు పాలన అంతా నూతన సచివాలయంనుంచే సాగిస్తుండటంతో పాటు, సమీకృత సచివాయంలో ఇప్పుడిప్పుడే అంతా సర్దుకుంటోంది. ఇదే సమయంలో పెండింగ్ ఫైళ్లపై సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంతోపాటు స్వయంగా సీఎం కార్యా లయానికి చెందిన ముఖ్యమైన దస్త్రాలను ప్రగతి భవన్ టూ సచివా లయానికి చేర్చాలనే ఆదేశాలు జారీ చేశారని తెలిసింది. ఈ క్రమంలో వందలాది దస్త్రాల కట్టలు సీఎం కేసీఆర్ కాన్వాయ్‌లోని కార్లలోనే సీఎంఓకు తరలించారు. అయితే పాలన అంతా ఇకమీదట నూతన సచివాలయంనుంచే జరుగుతుందనే సంకేతాలతోపాటు, తనవద్దే కాదు, ఏ శాఖాధిపతి కూడా ఫైళ్లను పెండింగ్‌లో పెట్టకుండా పాలనా అంతా పారదర్శకంగా, వేగంగా జరగాలని సీఎం కేసీఆర్ హింట్ ఇచ్చారని అంటున్నారు.



## నిరుపేదలకు నిత్యవసర వస్తువులు అందజేత



మధిర మే 13 ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార దిగ్గజం సంఘ సేవకులు పెద్దలు కోన జనార్దన్ రావు – పార్వతి దేవి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మధిర బోనకల్ ముదిగొండ ప్రాంతాలకు చెందిన నిరుపేదలు, వ్యాధిగ్రస్త30 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎయిడ్స్ నియంత్రణ ప్రచార కర్త లిలంక కొండయ్యలి తో పాటు కోనా వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటి అధ్వర్యంలో జరిగే జాబ్ మేళా పోస్టర్స్ ను ఆవిష్కరించిన డా.కోట రాంబాబు



మధిర మే 13 ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం లోని ఈ నెల 29 వ తారీఖున పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్స్ ను మధిర క్యాంప్ కార్యాలయం నందు ప్రముఖ వైద్యులు, పొంగులేటి శ్రీనన్న మధిర నియోజకవర్గ ఇన్చార్జి లిడా.కోట రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ మన ఉద్యోగాలు మనకే కావాలి అని కొట్లాడి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకొని చనిపోతున్న క్రమంలో దానిని పరిపూర్తి చేసేందుకు మన ప్రియతమ నాయకులు లిపొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా ప్రజల కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం మంచి విషయం అని, మధిర నియోజకవర్గంలో ఉన్న ప్రతీ నిరుద్యోగ యువతీ యువకులకు ఇది ఒక చక్కటి అవకాశం అని అర్హత కల్గిన అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలి అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ప్యానెల్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారామిరెడ్డి, యర్రగుంట రమేష్, గుండెమెడ బాలాజీ, బాహాటం శ్రీనివాస రాజు, సయ్యద్ అక్బర్, దోర్నాల మణిబాబు, వినుకొండ వెంకటేశ్వర్లు, వీరంశెట్టి సీతారామయ్య, తమ్మిశెట్టి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాలో డబ్బులు పోయి మోసపోయిన వ్యక్తి

బోనకల్, మే 13 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని చిరునోములకు చెందిన అయితపు సంతోష్ కుమార్ అనే వ్యక్తి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని నిర్ణయించి గూగుల్లోవిద్యుత్ కార్యాలయం నంబర్ కోసం సెర్చ్ చేశాడు. అక్కడ కనిపించిన నంబర్కు ఫోన్ చేస్తేస్పందించిన ఓ వ్యక్తి తాను పంపించే లింక్ద్వారా యాప్ డౌన్ లోడ్ చేసుకుని వివరాలునమోదు చేయాలని సూచించాడు. దీంతో సంతోషకుమార్ అన్ని వివరాలు నమోదు చేయగా ఏప్రిల్ 16న ఆయన యూనియన్ బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.99,999, 17న 20,500 డ్రా అయ్యాయి. మెసేజ్లు రాగానే బ్యాంకు వెళ్లి సరిచూసుకున్న సంతోష్ మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.

## నివాళులర్పించిన ఎంపీపీ కొప్పు సుకన్య




ఇబ్రహింపట్నం మే తేది 13 ప్రజాపాలన ప్రతినిధి:నియోజకవర్గ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కార్య నిర్వాహక సమావేశం శుక్రవారం రోజున స్త్రీ శక్తి భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య బాష పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండె పోటు తో అకాల మరణం చెందిన ఏపీఎం కీ. శే. మావులూరి వెంకట సతీష్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధికారి జంగారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, సీసీ లు, మహిళలు పాల్గొన్నారు.

## వెంకటయ్యకు నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్..



తల్లాడ, మే 13 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రాయపాటి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గ నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మల్లీడి శేషయ్య, పాపినేని నాగేశ్వరరావు, స్థానికులు ఉన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల





బోనకల్, మే 13 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు, రాయనపేట, కలకోట గ్రామాలలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పలు శుభకార్యాలకు హాజరై ,పలు కుటుంబాలను పరామర్శించి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా ఆళ్ళపాడు గ్రామం లో అల్లిక లక్ష్మినారాయణ కుమారుని వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మంద వీరభద్రమ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆనంతరం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన 60,000 వేల రూపాయల విలువ చేసే 2 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆనంతరం సిపిఎం మధిర మండల కార్యదర్శి మంద సైదులు తండ్రి మంద బాబురావు ఇటీవల మరణించగా వారి దశ దిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆనంతరం రాయనపేట గ్రామం లో 25000 రూపాయల విలువ చేసే 1 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.అదేవిధంగా కలకోట గ్రామంలో చావా లక్ష్మణ్ రావు తండ్రి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు కరివేదు సుధాకర్, గద్దల వెంకటేశ్వర్లు, పారా ప్రసాద్, తమ్మారపు బ్రహ్మయ్య , చావ లక్ష్మణరావు,వివిధ హొదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం 12లోగా జెపిఎస్లు హాజరవ్వాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 మే ప్రజా పాలన : శనివారం ( 13-05-2023) మధ్యాహ్నం 12.00 గంటల లోగా విధులకు హాజరు కాని సెక్రెటరీల స్థానంలో ప్రత్యామ్నాయంగా కొత్త వారిని నియమించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అనధికార గైర్హాజరు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు అనధికార గైర్హాజరు నేపథ్యంలో శనివారం ( 13-05-2023) మధ్యాహ్నం 12.00 గంటల లోగా విధులకు హాజరుకావాలని, హాజరైన వారిని మినహాయించి, హాజరుకాని సెక్రెటరీల జాబితా సిద్ధం చేసి వారి స్థానంలో తాత్కాలిక నియామకాలు ఆదివారం సాయంత్రం వరకు చేపట్టాలని ఆదేశించారు. ఏ గ్రామంలోనైతే సెక్రెటరీలు విధులకు హాజరు కాలేరో సదరు సెక్రటరీల స్థానంలో అదే గ్రామానికి చెందిన డిగ్రీ పూర్తి చేసి , కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారిని కొత్త సెక్రెటరీలుగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గతంలో నిర్వహించిన రిక్రూట్మెంట్ ఆధారంగా వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి ప్రాధాన్యతను ఇచ్చి ఎంపిక చేయాలని సూచించారు. అన్ని మండలాలలో ఎంపీడీవోలు, తహసిల్దారులు, మండల సూపర్వైజర్లు, ఎంపీఓలు, ఏపిఎం లు సంబంధిత గ్రామ సర్పంచులు, ఉప సర్పంచు లతో సంప్రదించి హాజరుకాని గ్రామ కార్యదర్శుల స్థానంలో ఆదివారం రోజు గ్రామ సభలు నిర్వహించి డిగ్రీ విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం గల అదే గ్రామానికి చెందిన అభ్యర్థులను ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి తీర్మానం ప్రకారం ఎస్సీ స్థానంలో ఎస్సీలకు, ఎస్టీ బీసీ స్థానాల్లో అట్టివారిని నియామకం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు విజయ కుమారి, అశోక్ కుమార్, అందరు జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, తాసిల్దారులు, ఎంపీ ఓలు, ఏపియంలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం మర్రి నిరంజన్ రెడ్డి






ఇబ్రహింపట్నం మే తేది 13 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం (ఔటర్ రింగ్ రోడ్డు) బొంగులూరు చౌరస్తాలో జై కాంగ్రెస్ నినాదాలతో మిన్నంటిన సంబరాలు, ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దేశం రాహుల్ గాంధీ నాయకత్వం కోరుకుంటుందని దానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిదర్శనం అని అన్నారు, అనంతరం లిబాణసంచాలు కాల్చి స్వీట్లు పంచారు. కర్ణాటక ప్రజలు బిజెపి ని ఏవిధంగా గద్దె దించారో తెలంగాణలో కూడా బి ఆర్ ఎస్ ను గద్దె దించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు, మార్పు మొదలైంది

**నేడక్కడ – రేపిక్కడ..**

2023 తెలంగాణ లో వచ్చే ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కాయం కాంగ్రెస్ పార్టీ కి అఖండ విజయాన్ని కట్టపెట్టిన కర్ణాటక ప్రజలకు ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి గారులి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మరియు నాయకులు లావణ్య పాండురంగారెడ్డి, అర్చన రామ్ రెడ్డి, మౌనిక ఉదేపాల్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ పల్లె శ్రీకాంత్ గౌడ్, నాయకులు భూపతి గల రాజు, మహిపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి,పల్లె సతీశ్ గౌడ్, ప్రదీప్ రెడ్డి,ప్రవీణ్, పాండు,శ్రీదర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ కొరవడింది

**చిరునోమల, చోప్పకట్లపాలెం వెళ్లే రోడ్డు అవినీతిమయం**



బోనకల్, మే 13 ప్రజాపాలన ప్రతినిధి : ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది.క్వాలిటీ కంట్రోల్ శాఖ తనిఖీలు లేవు. ఇంకేముంది...పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్లతనం.. అవినీతి మయం కనిస్తోంది.ఏళ్ల తరబడి మండలంలో చిరునోముల చొప్పకట్లపాలెం వెళ్లే రోడ్డు మార్గం గుంతలు పడి ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడడమే కాక కొంతమంది ప్రమాదాలకు గురి అవుతూ వారి ప్రయాణాలు సాగించుకుంటు వచ్చారు. ప్రయాణికులు రోడ్డు ఇకనైనా మోక్షం కలుగుతుందేమో అనుకున్నారు.గుంతలు పుడుస్తూ రోడ్డు పోస్తున్నారని సంతోషం వ్యక్తం చేసే సమయంలో కానీ కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత ప్రమాణాలు లేకుండా చేతులు దులుపుకునేలా మమ అనిపిస్తున్నారు. గ్రామానికి చెందిన కొందరు రోడ్డు పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పనుల తీరుపై పెదవి విరుస్తున్నారు.రోడ్డు నిర్మాణ పనులపై ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

## జర్నలిస్టులకు దళిత బంధు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



కోరుట్ల, మే 13 ( ప్రజాపాలన ప్రతినిధి ):కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు దళిత బంధు, ఇంటి స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు బలిజ సంతోష్, ప్రధాన కార్యదర్శి పింజరి శివ, నియోజకవర్గ కమిటీ సభ్యులు శనివారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్ పల్లి తో పాటు అన్ని మండలాలలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు ( దళిత జర్నలిస్టులకు దళిత బంధు,) ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు అర్హులకు బెడ్రూం లు ఇవ్వాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి దళిత జర్నలిస్టులకు దళిత బంధు అందేలా చూస్తామన్నారని వారన్నారు ఇప్పటికీ కోరుట్ల, మెట్ పల్లి లో ఇంటి స్థలాలు ఇచ్చామని నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఆ రోజులకు డబుల్ బెడ్రూమ్ లు మంజూరు చేశామన్నారు అని చెప్పారు అర్హులైన మిగతా విలేకరులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా చూస్తామన్నా అన్నారు.అనంతరం ఎమ్మెల్యేకు పూల మొక్క అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు బూరం సంజీవ్, కోరుట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొల్లం రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తరి రాజశేఖర్, క్యాషియర్ ఇంద్రాల హరీష్, కమిటీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



మేడిపల్లి, మే13 (ప్రజాపాలన ప్రతినిధి) :బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ పరిధిలోని క్రీడాకారులకు వివి అరెన క్రికెట్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చర్లపల్లి జైల్ సూపరిండెంట్ సంతోష్ కుమార్ రాయ్,బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జైల్ సూపరిండెంట్ సంతోష్ కుమార్ రాయ్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు చేపడుతున్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేకర్, బద్రుద్దున్,ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, కొత్త అంజిరెడ్డి ,బొడిగ రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, బొడిగ రవి, ఆనంద్ రాజు గౌడ్, మహేందర్, మధుసుధన్, యాది రెడ్డి, రహీమ్, బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, మే13 (ప్రజాపాలన ప్రతినిధి) :సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసంలో హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న రెడ్డితో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిద్దారులకు అందజేశారు. లబ్ధిదారులు రవీందర్ రూ 42 వేలు , సాంబ చారి రూ 32 వేలు, జేకోడి నోస్సం రూ 60 వేలు, మైత్రి 18 వేలు, రమేష్ 44 వేలు, మహేష్ 60 వేలు, రామలింగం 40 వేలు, మౌనిక 39 వేలు, స్వప్న 38 వేలు, శ్రీలత 40 వేలు, లక్ష్మీ దుర్గాదేవి 60 వేలు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, కాసం మహిపాల్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, పల్లె నర్సింగరావు, ఎండి ముస్తాక్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, గాయం శ్రీధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, చింతల నరసింహారెడ్డి, ఇర్షాద్ ఖాన్, అశోక్, గొరిగె ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ ఎస్సైకి మద్దతుగా జగిత్యాలలో బంధు సంపూర్ణం





జగిత్యాల, వేం 13 (ప్రజపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని రూరల్ ఎస్సై అనిల్ కుమార్ నస్పెండ్ కావడంతో శనివారం రోజున బంధు సంపూర్ణాంగా జరిగింది. ఒక ఆర్టీసీ బస్సులో ముస్లిం యువతి రూరల్ ఎస్సై భార్యకు జరిగిన వివాదం తీవ్ర స్థాయిలో జరగడంతో విచారణ చేయకుండ అనిల్ ఎస్సైని సస్పెండ్ చేయడంతో బీజేపీ విశ్వహిందూ పరిషత్ నాయకులు బందుకు పిలుపును ఇచ్చారు. శనివారం ఉదయం ఆర్టీసీ బస్సులను బయటకు వెళ్లకుండ అడ్డుకుని ధర్నా నిర్వహించారు. రాయికల్ మల్యాల్ జగిత్యాల రూరల్, అర్బన్ పట్టణం వ్యాపారస్తులు స్వచ్ఛందగా దుకాణం దారులు బంధును పాటించి ఎస్సైకి సంపూర్ణ మద్దతును పాటించడంతో రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు ఎప్పటికప్పుడు పర్యటిస్తు గట్టి బందోబస్తును నిర్వహించారు.

## 15 నుండి ఇంటర్ అడ్మీషన్లు ప్రారంభించాలి: డీఐఈఓ శ్రీధర్ సుమన్

**జూమ్ మీటింగ్ లో ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు**



ఆసిఫాబాద్ జిల్లా వేం 13 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్మీడియట్ అడ్మీషన్ల ప్రక్రియ 15 వ తేదీ నుండి ప్రారంభించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ అన్నారు. ఇంటర్ విద్య కార్యాలయం నుండి కళాశాలల ప్రిన్సిపాళ్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు పరీక్ష ఫీజులు, రెమీడియల్ తరగతులు, అడ్మీషన్లు తదితర అంశాలపై పలు సూచనలు చేసారు. 2023 -24 విద్యా సం. నకు గాను అఫిలియేషన్ పూర్తయిన కళాశాలలు నిర్ధారిత పరిమితి మేరకు అడ్మీషన్లు నిర్వహించాలని అన్నారు. 10వతరగతి పరీక్షా ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో అంతర్జాలం ద్వారా తీసుకున్న మెమోల ఆధారంగా ప్రిన్సిపాళ్లు అడ్మీషన్ ప్రక్రియ ప్రారంభించాలని, అధ్యాపకులు అన్ని గ్రూపులకు సరిపడా సంఖ్యలో అడ్మీషన్ల కై కృషి చేయలని కోరారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాళ్లు వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి

**యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్**



ఆసిఫాబాద్ జిల్లా మే13 (ప్రజాపాలన,ప్రతినిధి) : నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలని, సరఫరా చేస్తున్నవ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసిఫాబాద్ యువ నాయకుడుఆవిడకు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రణయ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంటగా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో పత్తిలి సాగు చేస్తున్నారని, అయితే కొందరు అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుండి నిషేధిత బిజీ – 3నకిలీ పత్తి విత్తనాలను, గడ్డి మందులను దిగుబడి చేసుకొని మన జిల్లాలో అమాయక రైతులకు అంటగడుతున్నారని అన్నారు. కాబట్టి పోలీస్ యంత్రాంగం మే, జూన్, రెండు నెలలువాహనాల తనిఖీలు అక్కడ గాంధీగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక టాక్స్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి కార్డన్ హెర్చ్ లు చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు, ప్రత్యేక శ్రద్ధ వహించి నకిలీ విత్తనాలని పూర్తిస్థాయిలో అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డల ప్రణయ్ం,ప్రశాంత్, నాగరాజు,తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు



జన్నారం, మే 13, ప్రజాపాలనబీ కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పురస్కరించు కొని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవాలు జరుపుకొన్నారు. శనివారం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడానికి హరిస్తూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై టపాకాయలు పేల్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోర్లగుంట ప్రభుదాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు సందర్భంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు హాజరై విజయోత్సవం చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తరహాలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కర్ణాటక రాష్ట్రము లో కాంగ్రెస్ జెండా ఎగరడం పై ఆ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పశివుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రాజన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇందయ్య, ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు దుమల రమేష్, యువజన కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ కార్యదర్శి నరేష్ పటేల్, సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, హేమంత్ చారి, సీనియర్ నాయకులు నర్సింగరావు, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించడంతో సంబరాల్లో మునిగి తేలిన కోరుట్ల కాంగ్రెస్ శ్రేణులు



కోరుట్ల,వేం 13 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో నంది చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.. కర్ణాటక ప్రజా కురుక్షేత్రంలో కాంగ్రెస్ అఖండ విజయం కన్నడిగుల ఆశీర్వాదంతో పాటుగా కాంగ్రెస్ అధినాయకత్వం అయినా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా కలిసొచ్చిందని, ఇంకా సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గే, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు ఎందరో ప్రముఖ దిగ్గజ నేతల మరియు కాంగ్రెస్ కార్యకర్తల,అభిమానుల కష్టంతో నేడు కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు..బిజేపీ దృష్టి అంతా కర్ణాటక మీదే పెట్టిన కానీ మత రాజకీయాల్ని,విద్వేష రాజకీయాలను కన్నడిగులు బొంద పెట్టడమే ఈ ఫలితాలు అని అన్నారు.. ఇదే ప్రచండమైన విజయం స్ఫూర్తితో రేపు తెలంగాణ లో కూడా కాంగ్రెస్ రాబోతుంది ఇదే పలితాలు ఇక్కడ కూడా పునరావృతం అవుతాయని కోరుట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీం,కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మ్యకల నర్సయ్య,బన్న రాజేష్ పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ఎంభేరి సత్య నారాయణ,పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బారీ, నవీద్, అవెజ్,జిబ్రాన్,శ్రవణ్,ఫాయాజ్,తహసీన్, అబ్బు, సబీల్, అయాన్,ఇమ్రాన్,ప్రశాంత్,అసద్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అయుబ్, షారుల్,అజయ్, షెన్ను తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి బుద్ధి చెప్పిన కర్ణాటక ప్రజలు

### తెలంగాణలో కేసీఆర్‌కూ ఇదే గతిపడుతుంది

### ఇక కేంద్రంలోనూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### మంచిర్యాల లో సంబురాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



మంచిర్యాల టౌన్, మే 13, ప్రజాపాలన: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మంచిర్యాల లోని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం నుండి బైక్ ర్యాలీగా వచ్చి అర్చన టెక్స్ చౌరస్తా ఐబీ చౌరస్తాలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతూ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాని మోడీకి కర్ణాటక ప్రజలు చురకలు అంటించారని అన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడి దారులకు అప్పనంగా అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మోడీకి కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయేది గడ్డుకాలమేనన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం వచ్చిందని అన్నారు.ఇక రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు ప్రజలుసిద్ధంగా ఉన్నారని అన్నారు. కుటుంబ, నియంత పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు.మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసిన కేసీఆర్‌కు ఇక పాలించే అర్హత లేదని ఆయన అన్నారు. పేపర్ లీకేజీలతో లక్షలాదిమంది విద్యార్థి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

### పలు పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీ

ఆసిఫాబాద్ జిల్లా మే 13 (ప్రజాపాలన ప్రతినిధి) : పోలీసులు ప్రజల




మందనలు పొందేల విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన దహేగాం, చింతల మానేపల్లి, పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి తహేగాం ఎస్సై సనత్, చింతల మానేపల్లి ఎస్సై విజయ్ లను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టేక్ టీం, లాకప్, రెస్ట్ రూమ్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రోజువారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, బి డ్యూటీ బుక్స్, తదితర రికార్డులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెట్రోలింగ్ కార్ 24 గంటలు గస్తీ నిర్వహించాలని, పాత నేరస్తులపై నిఘా పెట్టాలని, ప్రజల భాగస్వామ్యంతో వ్యవస్థను బలోపేతం చేయడానికి వీ పి ఓ వ్యవస్థ ఎలా పనిచేస్తుందని అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్, సీఐ నాగరాజు, కౌటాల ఎస్సై సాదిక్ భాషా, ఎస్సై లు సనత్, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాహిత్యం సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దాం

**ప్రముఖ కవి దూరవేటి చెన్నయ్య**



వికారాబాద్ బ్యూరో 13 మే ప్రజా పాలన : వికారాబాద్ కేంద్రంగా మన సాహిత్యం, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దామని ప్రముఖ కవి దోరవేటి చెన్నయ్య పిలుపునిచ్చారు.అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ఏర్పాటుకు కృషి చేద్దామని పేర్కొన్నారు.16 మంది జిల్లా ప్రసిద్ధ కవులతో నూతన కమిటి ఏర్పాటు చేయనైనదన్నారు. శనివారం వికారాబాద్సమీపంలోని బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద శ్రీకృష్ణారాధన పుస్తకావిష్కరణ, జిల్లా కవుల నూతన కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో కవులకు, రచయితలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, చరిత్రకెక్కిన మహా కవులు కూడ వున్నారని అన్నారు. అలాంటి తెలంగాణ ప్రాంతములోని వికారాబాద్‌జిల్లాకు సాహిత్య చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. జిల్లా సంస్కృతి సాంప్రదాయాల చరిత్రను జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు వెలికితీసి ముందు తరాలకు అందివ్వాలని పిలుపు నిచ్చారు. అందుకు అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వెన్నుదన్నుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు డా.తూర్పు మల్లారెడ్డి మాట్లాడుతూ... తమ రచనలతో నూతన ఒరవడిని సృష్టించి ప్రజా శ్రేయస్సుకై కవులు శ్రమించాలని కోరారు. అధ్యాత్మికంతో పాటు సామాజిక అంశాలు, అభివృద్ధి ఇలా అన్ని అంశాల పట్ల సమన్వయ దృష్టితో ముందుకు సాగాలని సూచించారు. కవిత్వం, కళలు స్వేచ్ఛగా వికసించాలని అన్నారు. అవి లోకహితం కోసం పురోగమించాలనే అనంత సంస్థ నినాదం అని పేర్కొన్నారు. కవుల, మహనీయుల జయంతులు నిర్వహించడం, కవిత్వ రచనలో శిక్షణ నివ్వడం, యువ కవులను వెలికి తీయడం, రచనలను ప్రోత్సహించడం తమ ప్రస్తుత యోజనగా తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ సమావేశం నిర్వహించారు.అనంతరం మల్కా నెల్లి లాల్ రెడ్డి వ్రాసిన ఘనంగా శ్రీ కృష్ణారాధన పుస్తక ఆవిష్కరణ చేశారు.నూతన కమిటీ ఏర్పాటు చేశారు.వ్యవస్థాపక అధ్యక్షుడు తూర్పు మల్లారెడ్డి,గౌరవ అధ్యక్షులు నర్సిహులు గుప్తా,అధ్యక్షుడిగా వడిచర్ల సత్యం,ప్రధాన కార్యదర్శిగా ఆశీర్వాదం,కోశాధికారి గా మున్నూరు రాజు,సహాయ కార్యదర్శిగా సుధాకర్ గౌడ్,సాంస్కృతిక కార్యదర్శిగా మల్కా నెల్లి లాల్ రెడ్డి,ప్రచార కార్యదర్శిగా రేగడి మైల్వర్ అంజిలప్ప,మహిళ కార్యదర్శిగా అనురాధ సురేష్,కార్యాలయ నిర్వాహకులు దివాకర్ శాస్త్రీ,కార్యవర్గ సభ్యులుగా నర్సిహులు, వెంకటేష్ ముదిరాజ్,శ్రీనివాన్ ఎన్నారం,కమలేష్,రామచంద్రుడు,ప్రసాద్,రెడ్యా రాథోడ్,కరణం మనిక్ రావు,మాసాని వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకొని నూతన కమిటీ ఏర్పడింది.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 14, మే 2023

## పత్రికా స్వేచ్ఛను పరిరక్షించుకోవాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే ఇదంతా. వార్తలు ఎలా వుండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించగలమన్న ధీమాతో ప్రభుత్వం వుంది. పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని ఒక వైపు తలపెడుతూ...మరోవైపు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడానికి సాయపడడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు...ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం రోజున జర్నలిస్టులను అభినందిస్తున్నామని హెూంమంత్రిత్వ శాఖకు సారథ్యం వహిస్తున్న అమిత్ షా చెప్పడం అత్యంత విచారకరమైన అంశం. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి ఎలా వుందో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ కచ్చితంగా తెలియచేసింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవమైన మే 3వ తేదీన ఈ ఏడాది సూచీ విడుదల చేశారు. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్) ఈ సూచీని సిద్ధం చేసింది. మొత్తంగా 180 దేశాల జాబితాలో భారత్‌కు 161వ స్థానాన్ని ఇచ్చింది. గతేడాది ఈ సూచీలో భారత్ 150వ స్థానంలో వుంది. కానీ ఈసారి 11 స్థానాలు కిందకి దిగజారడం ఆందోళన కలిగించే వాస్తవం. "జర్నలిస్టులపై హింస, రాజకీయ పక్షపాతంతో కూడిన మీడియా, మీడియా యాజమాన్యాల కేంద్రీకరణ ఇవన్నీ కలిసి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో పత్రికా స్వేచ్ఛ సంక్షోభంలో వుందని తెలియచేస్తున్నాయి." ప్రభుత్వ అణచివేత, బెదిరింపులు అనేవి పత్రికా స్వేచ్ఛకు అతి పెద్ద ముప్పుగా వున్నాయి. మీడియాను కుదించడానికి, స్వతంత్ర మీడియా సంస్థలను, జర్నలిస్టులను అణచివేయడానికి మోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది ఏవో చర్యలు తీసుకుంటూనే వస్తోంది. గతేడాది మలయాళం వార్తా చానెల్ 'మీడియా వన్' పై నిషేధం విధించారు. అప్ లింక్, డౌన్ లింక్ లైసెన్స్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. జాతీయ భద్రతను సాకుగా చూపింది. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని, ఆ ఆదేశాలను రద్దు చేయడంతో చానెల్‌పై నిషేధం తొలగిపోయింది. మీడియా సంస్థలపై దాడులకు ఇ.డి, ఆదాయ పన్ను వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, వాటిని వెంటాడి వేధించింది. ఇది మీడియాను భయపెట్టడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న మరో ఎత్తుగడ. 2002 గుజరాత్ నరమేధంపై ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసిన వెంటనే బిబిసి వార్తా చానెల్ కార్యాలయాల్లో ఐ.టి సోదాలు మొదలయ్యాయి. దానికి ముందు, బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కాకుండా నిరోధించేందుకు ఐ.టి చట్టాన్ని ప్రయోగించింది. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏదన్నా వార్త ప్రచురితమైందని భావిస్తే చాలు. దేశద్రోహంతో సహా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని వివిధ క్లాజుల కింద జర్నలిస్టులను అరెస్టు చేసే ధోరణి పెరుగుతోంది. రత్నగిరిలో శశికాంత్ వారిషె వంటి క్రిమినల్ / మాఫియా కార్యకలాపాల గురించి బట్టబయలు చేస్తే జర్నలిస్టులు హత్యలకు గురవుతున్నారు. అందువల్లే, మొత్తం 180 దేశాల్లో చిట్టచివరి 31 స్థానాల్లో వున్న దేశాల్లో జర్నలిస్టుల పరిస్థితి 'చాలా దారుణంగా' వుందని సూచీ పేర్కొంది. భారత్ కూడా ఈ కేటగిరీలోనే వుంది. జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారి, కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వచ్చినప్పటి నుండి అక్కడ మీడియా అణచివేత, సెన్సార్‌షిప్ బాగా పెరిగిపోయింది. కాశ్మీర్‌లో స్థానిక వార్తాపత్రికలపై, ఆన్‌లైన్ మీడియాపై పదేపదే దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఇక అక్కడ స్వతంత్ర మీడియాకు స్థానం లేకుండా పోయింది. ఏవో కొన్ని మాత్రమే వార్తా సంస్థలు వున్నప్పటికీ వాటిపై భారీగా ఆంక్షలు, సెన్సార్‌షిప్ విధించారు. ఈ ఏడాది మార్చిలో, ఇర్ఫాన్ మెహరాజ్ అనే జర్నలిస్టును ఎన్‌ఐఎ అరెస్టు చేసింది. యుఎపిఎ లోని ఒక క్లాజుతో సహా ఐపిసి లోని వివిధ నిబంధనల కింద అభియోగాలు మోపారు. ప్రస్తుతం, జైల్లో నలుగురు జర్నలిస్టులు వున్నారు. వారందరూ ప్రజా భద్రతాచట్టం లేదా యుఎపిఎ కింద నిర్బంధంలో వున్నారు. ప్రధాన స్రవంతిలోని వార్తాపత్రికలు, టెలివిజన్ చానెళ్ళను లొంగదీసుకున్న తర్వాత, ఇక చిన్న స్వతంత్ర వార్తా వెబ్‌సైట్‌లు, డిజిటల్ మీడియాపై దాడిని కేంద్రీకరించింది. 2021లో సమాచార సాంకేతిక పరిజ్ఞానం (మధ్యంతర మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నిబంధనావళి) కింద నిబంధనలు రూపొందించారు. వార్తా వెబ్‌సైట్లను, డిజిటల్ మీడియాను నియంత్రించడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను ఈ నిబంధనలు అనుమతిస్తాయి. వార్తలు, సమాచార ప్రసారాలపై ప్రభుత్వ నియంత్రణను మరింత కఠినతరం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన వార్తల్లో ఏది బూటకమైన వార్త, ఏది కాదు అని నిర్ణయించే అధికారాన్ని, వాస్తవాలను తనిఖీ చేసే అధికారాన్ని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలోని కమిటీకి ఇచ్చారు. కొద్దిమంది కార్పొరేట్లు మీడియాను గుప్పెట్లో పెట్టుకోవడం పత్రికా స్వేచ్ఛకు రెండో పెద్ద ముప్పుగా పరిణమించిందని పత్రికా స్వేచ్ఛ సూచీ నివేదిక పేర్కొంది. ప్రింట్, విజువల్ మీడియాపై ఆధిపత్యం చెలాయిస్తున్న కార్పొరేట్ మీడియా మోడీ ప్రభుత్వానికి భజన చేస్తూ, గోడీ (ఇంటి పెంపుడు కుక్క) మీడియాగా మారిపోయింది. ఈ కార్పొరేట్ల అధీనంలోని టెలివిజన్ చానెళ్ళు మోడీ ప్రభుత్వానికి, కరడుగట్టిన హిందూత్వ రాజకీయ ప్రచార బాకాలుగా మారిపోయాయి. ఆ దారిలో వెళ్లకుండా స్వతంత్రంగా వ్యవహరించిన వారిపై దాడులు, వేధింపులు తప్పవు. లేదా అదానీ వంటి మోడీ ఆశ్రిత పెట్టుబడుదారులు ఎన్‌డి టీవీని కబళించిన విధంగానే కబళిస్తాయి. ఫలితంగా స్వతంత్ర జర్నలిజానికి లభించే స్థానం కుంచించుకుపోతోంది. అధికారంలో వున్నవారి తప్పులను ఎత్తిచూపించగల పరిశోధనాత్మక జర్నలిజం మనుగడలో లేకుండా పోతోంది. ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే ఇదంతా. వార్తలు ఎలా వుండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించగలమన్న ధీమాతో ప్రభుత్వం వుంది. పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని ఒక వైపు తలపెడుతూ...మరోవైపు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడానికి సాయపడడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు...ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం రోజున జర్నలిస్టులను అభినందిస్తున్నామని హెూంమంత్రిత్వ శాఖకు సారథ్యం వహిస్తున్న అమిత్ షా చెప్పడం అత్యంత విచారకరమైన అంశం. భారతదేశంలో జర్నలిజం వున్న ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో, అన్ని రకాల బెదిరింపులు, ఒత్తిళ్ళను తట్టుకుని నిలబడి ధైర్య సాహసాలతో, నిజాయితీతో తమ విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తున్న అనేకమంది జర్నలిస్టులకు, మీడియా సిబ్బందికి శాల్యూట్ చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటంలో పత్రికా స్వేచ్ఛ కోసం జరిగే పోరాటం భాగం కావాలి.

# ధర్మవీర్ ఛత్రపతి శంభాజీ మహారాజ్



ఛత్రపతి శంభాజీరాజే శివాజీరాజే భోసలే (14 మే 1657 – 11 మార్చి 1689) ఛత్రపతి ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు మహారాణి సాయిబాయి యొక్క పెద్ద కుమారుడు మరియు మరాఠా సామ్రాజ్యం యొక్క రెండవ ఛత్రపతి. శంభాజీ రాజా 1657 మే 14న పురందర్ కోటలో జన్మించారు. యుగపురుషుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు అయ్యాడు. శంభాజీ మహారాజ్ తల్లి, మహారాణి సాయిబాయి, మహారాజ్ చిన్నతనంలోనే మరణించారు. ఆ తర్వాత పూణే సమీపంలోని కపూర్‌హెూల్ గ్రామానికి చెందిన ధారౌ అనే మహిళ అతని పెంపుడు తల్లి అయింది. శంభాజీ మహారాజ్‌ను అతని అమ్మమ్మ రాజమాత జీజాబాయి చూసుకునేది. అనేక చారిత్రక రికార్డుల ప్రకారం, శంభాజీ మహారాజ్ చాలా అందమైనవాడు మరియు ధైర్యవంతుడు. అతను అనేక భాషలలో పండితుడు మరియు చాలా తెలివైన రాజకీయవేత్త కూడా. అతను రాజకీయాల యొక్క సూక్ష్మబేధాలను పూర్తిగా గ్రహించాడు. శివాజీ మహారాజ్ తన ఆగ్రా పర్యటనలో చిన్నవయసులోనే మొఘల్ దర్బారు వ్యవహారాలు, రాజకీయాలు తెలుసుకుంటే భవిష్యత్తులో తనకు ఉపయోగపడుతుందని భావించి తనతో పాటు తీసుకెళ్లాడు. అప్పటికి శంభాజీ రాజే వయసు 9 సంవత్సరాలు. శివాజీ మహారాజ్ నిర్బంధం నుండి తప్పించుకున్న తరువాత, స్వరాజ్యం కోసం హడావిడి శంభాజీ రాజులు భరించకూడదు మరియు కొంత కాలం వారిని సురక్షితమైన ప్రదేశంలో ఉంచడం అవసరం. కాబట్టి శివాజీ మహారాజ్ అతన్ని మధురలో మోరోపంత్ పేష్వా బావమరిది ఇంట్లో ఉంచాడు. మొఘల్ సైనికులు శంభాజీ రాజాను వెంబడించకుండా ఆపడానికి, శివాజీ మహారాజ్ శంభాజీ రాజా మరణ పుకారును వ్యాప్తి చేశాడు. మహారాష్ట్ర చేరుకున్న కొంతకాలానికి శంభాజీ మహారాజ్ క్షేమంగా స్వరాజ్యానికి చేరుకున్నారు. ఔరంగజేబు 1682లో మరాఠాలపై దాడి చేసింది. ఔరంగజేబు సైన్యం మరాఠాల కంటే ఐదు రెట్లు ఎక్కువ మరియు ఔరంగజేబు సామ్రాజ్యం శంభాజీ మహారాజ్ స్వరాజ్యం కంటే కనీసం 15 రెట్లు పెద్దది. ఆ సమయంలో ఔరంగజేబు సైన్యం ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన సైన్యాలలో ఒకటి. అయినప్పటికీ, శంభాజీ మహారాజ్ నాయకత్వంలో, మరాఠాలు ధైర్యంగా పోరాడారు. ఎ.డి. 1674లో శివాజీ మహారాజ్ సింహాసనాన్ని అధిష్టించే సమయానికి, శంభాజీ రాజే రాజకీయాలు మరియు యుద్ధభూమి వ్యూహాలలో బాగా ప్రావీణ్యం సంపాదించాడు. పట్టాభిషేకానికి రాయగడ వచ్చిన ప్రతినిధులకు తన వినయ స్వభావంతో స్వాగతం పలికారు. శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన 12 రోజుల తర్వాత జిజావు మరణించాడు. ఆ తర్వాత శంభాజీరాజ్‌ను పట్టించుకునే వారు లేరు. శివాజీ మహారాజ్ స్వరాజ్య రాజకీయాలలో మరియు యుద్ధరంగంలో పాల్గొన్నారు. ఔరంగజేబు శంభాజీ మహారాజుకు నాలుక కోసే శిక్షను విధించాడు. ఇద్దరు హబ్షీలు ముందుకు పరుగెత్తారు, కానీ శంభాజీ రాజా దవడ చలించలేదు. చివరగా, హబాషి తన ముక్కును నొక్కినప్పుడు శంభాజీ శ్వాస తీసుకోవడానికి నోరు తెరిచాడు, అతని నోటిలోకి ఒక పించర్ విసిరాడు. ఆ పట్టుకు చిక్కిన వారి నాలుకలు కత్తికి తెగిపోయాయి.. ఈ చిత్రహింసను చూసి భీమ-ఇంద్రాయని కూడా కన్నీళ్లు పెట్టుకున్నారు. చివరకు శంభాజీ మహారాజ్ 1689 మార్చి 11న భీమా-ఇంద్రాయణి నది సంగమం వద్ద అలండి సమీపంలోని తులాపూర్ వద్ద చంపబడ్డాడు.



డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మర్గే
నాందేడ్. యూత్ ఎంప్లాయిమెంట్ కౌన్సిల్
8888087513,
7720899089

# చదువుల కోసం బిడ్డలను చంపుకోవాలా?

చదువులు జీవితంలో భాగమే తప్ప జీవన సర్వస్వం కాదు. చదువుల కోసం బిడ్డలను చంపుకోవాలా? సాంప్రదాయ చదువుల్లో చతికిలబడినా నచ్చిన సబ్జెక్టులో దృష్టి నిలిపి సైంటిస్టులైన వాళ్ళు ఎందరో ఉన్నారు. ఉదాహరణకు ఐన్ స్టీన్ , గ్రాహంబెల్, రామానుజం వగైరా. ఏఎన్నార్, సావిత్రి, శ్రీదేవి, పవన్ కళ్యాణ్ లాగా కళాకారులుగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వారూ ఉన్నారు. ప్రపంచంలోనే మొదటి పదిమందిలో స్థానం పొందిన ఇళయరాజా రెహమాన్ బిఏలు చదివి బియ్యంకుండలో ఏలెట్టారా? లేదే. ప్రపంచ ప్రఖ్యాత క్రికెటర్లు కపిల్ సచిన్ లో చదువుకూడా అంతంతమాత్రమే. మేరీకోమ్ పీటీ ఉష ఏంచదివారు? అంతెందుకు ఈరోజు కోట్లు సంపాదిస్తున్న బుల్లితెర సెలబ్రిటీలు చాలామంది టాప్ ర్యాంకర్స్ కాదు. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్ళు కాదు. పదోతరగతి కూడా పాసవ్వనోళ్ళు ప్రధాన పూజారులు ప్రధాన మంత్రులు కూడా అయ్యారు. యజ్ఞంలా చదివి ఎంసెట్ లో రేంక్ తెచ్చుకున్న ఇంజనీర్లకన్నా ఈవెంట్ మేనేజర్ లు ఎక్కువ సంపాదిస్తున్నారు. ఎక్కువ పబ్లిక్ రిలేషన్స్ కలిగి దైనందిన జీవితంలో ఎన్నో ఉపయోగాలు పొందుతున్నారు. జర్నలిస్టులు సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారు. యాక్టర్లు పిలిస్తే డాక్టర్లు పరుగులు పెడుతున్నారు. ఎడాపెడా చదివి ఉద్యోగం తెచ్చుకుంటే IAS IPS అనికూడా చూడకుండా ప్రమోషన్లలో పోస్టింగ్స్ లోరిజర్వేషన్ గాళ్ళంటూ కులవివక్ష కుమ్మేస్తది. సాగరమంటి జీవన ప్రయాణంలో స్వల్ప విషయమైన చదువుకోసం ప్రాణాలు తీసుకోవడం అవివేకం. బిడ్డలు డాక్టర్ లూ ఇంజనీర్లూ కావాలని తల్లిదండ్రులు కోరుకోవడం, విద్యను వ్యాపారం చేసిన కార్పొరేట్ కాలేజీలు అధ్యాపకులు ర్యాంకులు కోరుకోవడం, విద్యార్థుల మీద భయంకరమైన ఒత్తిడి పెంచి, విద్యార్థుల అభిరుచులను చంపి ,యువతీ యువకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వాడిని చూసి వీడూ, వీడిని చూసి వాడూ, ఒకడినిచూసి ఇంకొకడు తమబిడ్డలు అదే కావాలని కోరుకుంటున్నారు. హైస్కూల్ చదువులనుంచే ఐఎఎస్, ఐపిఎస్ ఎకాడమీల్లో చేర్చి సొంతబిడ్డలనే చావుదాకా తీసుకెళుతున్నారు. ఈ తలకుమాసిన ఆలోచనలు తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ. ఈ దరిద్రపు సంస్కృతి నశించాలి. పిల్లల అభిరుచులను గుర్తించి ఆయా అభిరుచుల్లో ఎదిగేవిధంగా ప్రోత్సహించాలి. చదువొకటేకాదు సభ్యసమాజంలో ఎలా బతకాలో నేర్పించాలి. అది జరిగిన రోజు తెలుగు రాష్ట్రాల బిడ్డలు ఒక సత్య నాదెళ్ల లాగా, ప్రపంచాన్నే శాసిస్తారు.



డాగూర్ తాతపూడి,
ఛైర్మన్, మానస ఫౌండేషన్,
విశాఖపట్నం.

# ఎన్నికైన ప్రభుత్వమే సుప్రీం



ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి తన ప్రజలకు సేవలందించే అవకాశం, అధికారం రెండూ సంపూర్ణంగా ఉండాలి. అధికారాలు వేరొకరి చేతుల్లో ఉంటూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం నిస్సహాయంగా ఉండాల్సివస్తే, ఆ నామమాత్రపు పాలన వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనమేమీ ఉండదు. ఢిల్లీ ప్రభుత్వం పాలనాధికారాల పరిధికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు కేంద్రానికి ఎదురుదెబ్బ. శాంతిభద్రతలు, పోలీసు, భూమి తప్ప మిగిలిన పరిపాలనా వ్యవహారాలన్నింటిపైనా శాసన, కార్యనిర్వాహక అధికారాలు ప్రజలు ఎన్నుకున్న ఢిల్లీ ప్రభుత్వానికే ఉన్నాయని కోర్టు స్పష్టంచేసింది. కేంద్రప్రభుత్వానికీ, ఢిల్లీ ప్రభుత్వానికీ మధ్య అధికారులపై అజమాయిషీ ఎవరిదన్న విషయంలో ఎనిమిదేళ్ళుగా సాగుతున్న వివాదం ఇది. ఎవరిపరిధి ఏమిటో, అది ఎంతమేరకో, ఎందుకో వివరణాత్మకంగా ఇచ్చిన ఈ తీర్పుతో ఉభయుల మధ్యా ఉన్న వివాదం ఇక్కడితో సమసిపోవాలి. కానీ, సమస్య రాజ్యాంగంలో కాక, రాజకీయంలో ఉన్నది కనుక, సర్వీసెస్ సెక్రటరీ బదిలీకి సంబంధించి తాను జారీచేసిన ఆదేశాలను కేంద్రం కాదు పొమ్మన్నందంటూ మర్నాడే కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. కేంద్రం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందంటున్న ఆప్ ప్రభుత్వం ఫిర్యాదును సుప్రీంకోర్టు వచ్చేవారం వినబోతున్నది. ప్రజాస్వామ్యదేశంలో, ఫెడరల్ వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అధికారులపై నియంత్రణలేనప్పుడు, అది తాను అనుకున్న కార్యక్రమాలను అమలుచేయలేదు. ఈ ప్రభుత్వానికి సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం తమకు లేదనీ, అసలు బాస్ వేరొకరున్నారని అధికారులు అనుకున్నప్పుడు ఆ ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకటే. తమను ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు కట్టేసినచేతులతో చేతగానివారిలాగా మిగిలిపోవడం సరికాదు. ఈ కారణంగానే, అంతిమ అధికారం ఎన్నికైన ప్రభుత్వానిదేనని, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మంత్రిమండలి సలహామేరకు నడుచుకోవాల్సిందేనని కోర్టు స్పష్టంచేస్తున్నది. యావత్ దేశానికి రాజధాని అయిన ఢిల్లీలో అధికారుల బదిలీలు, పోస్టింగులపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు సర్వాధికారాలు లేకపోతే దేశం యావత్తూ దెబ్బతింటుదన్న తరహాలో కేంద్రం వాదించినప్పుడు, పేరుకు రాష్ట్రం కానంతమాత్రాన ఢిల్లీ మీ ఏలుబడిలో ఉన్న ఓ భూభాగం అనుకుంటున్నారా? అని కోర్టు కేంద్రాన్ని బాగానే నిలదీసింది. నిర్ణయాలు చేసే మంత్రులకు, అమలు చేసే అధికారులు జవాబుదారీగా ఉండకపోతే, వారి ఆదేశాలు పాటించకపోతే పేరుకో ప్రభుత్వం ఉండటం తప్ప, ఇక ప్రజలకు దక్కే ప్రయోజనం ఏమిటన్న న్యాయమూర్తుల ప్రశ్న సముచితమైనది. 1993లో ఢిల్లీలో శాసనసభ ఏర్పడినప్పటినుంచి, కేంద్రం, ఢిల్లీ మధ్య కొన్ని నిర్ణయాలకు సంబంధించి విభేదాలు వచ్చినా, ఈ స్థాయి రాజకీయ యుద్ధాలు లేవు. 2014లో నరేంద్రమోదీ ప్రభుత్వం కేంద్రంలోనూ, మరుసటి సంవత్సరం కేజ్రీవాల్ పార్టీ సంపూర్ణమెజారిటీతో ఢిల్లీలోనూ అధికారంలోకి రావడంతో ప్రత్యక్షయుద్ధం మొదలైంది. మోదీ హవా ఆ స్థాయిలో ఉండగా, కేజ్రీవాల్ ఆదిలోనే దానికి చిల్లుపెట్టడం బీజేపీని అవమానపరిచింది. ఢిల్లీలోని అన్ని అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపైనా తనదే పెత్తనం అంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసి కక్షతీర్చుకుంది. దీన్ని సవాలు చేస్తూ ఆప్ ప్రభుత్వం హైకోర్టుకు, ఆ తరువాత సుప్రీంకోర్టుకు పోవడం, 2019లో ద్విసభ్యధర్మాసనం భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చడం తెలిసినవే. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలు లేవని అశోక్‌భూషణ్ అంటే, జస్టిస్ సిక్రీ వ్యతిరేకించారు. ఇప్పుడు అశోక్‌భూషణ్ తీర్పును రద్దుపరుస్తూ, సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం అధికారపరిధులను విస్పష్టంగా నిర్ధారించింది. ఢిల్లీని స్వాధీనం చేసుకోవాలని బీజేపీ తపిస్తున్నా రాజధానివాసులు కేజ్రీవాల్ పక్షానే నిలుస్తూ వచ్చారు. చివరకు మునిసిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ అనుకున్నది సాధించలేకపోయింది. ప్రజాక్షేత్రంలో ఏమీ సాధించలేనిస్థితిలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని అది కేజ్రీవాల్ ప్రభుత్వ నిర్ణయాలకు మోకాలడ్డుతోంది. లెఫ్టినెంట్ గవర్నర్ చేష్టలకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దీక్షలు చేయడం, కోర్టుకు ఎక్కడం వినా ఇరుపక్షాలూ సయోధ్యతో వ్యవహరించింది లేదు. మంత్రిమండలి సలహామేరకు ఎల్జీ నడుచుకోవాలని సుప్రీంకోర్టు గతంలోనూ చెప్పింది. ఇప్పుడు పని విభజనకు సంబంధించిన హద్దులు గీసినా, కేజ్రీవాల్‌కు శిరోభారం తప్పుతుందని అనుకోనక్కరలేదు.

## అన్నారుగూడెంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన..



తల్లాడ, మే 13 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పర్యటించారు. తొలుత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుంకర మురళి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న పుట్ట రాము, భార్గవి నూతన దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, గోవిందు నరసింహారావు, గోవిందు సురేషు, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా, తదితరులు ఉన్నారు.లి

## పదవ తరగతి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర మే 13 ప్రజాపాలన ప్రతినిధి:మధిర భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భరత్ ఈ టెక్నో స్కూల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పదవ తరగతి విద్యార్థులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మెమొంటోళ్లు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి, ఎంపీపీ ఎం లలిత, ఎంఈఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే గొర్రెలను పంపిణీ చేయాలి: మేకల మల్లి బాబు యాదవ్




తల్లాడ (ఖమ్మం), మే 13 (ప్రజాపాలన న్యూస్): రెండో విడత గొర్రెల కోసం కురుమ యాదవులు జిల్లా వ్యాప్తంగా అధికారుల ఆదేశాల మేరకు 10,000 మంది పైగా లబ్ధిదారులు అధిక వడ్డీలకు తెచ్చి డీడీలు తీశారని , గొర్రెల కొరకు ఎదురుచూస్తున్నారని , అసలు గొర్రెలు వస్తాయో లేదో అని నిరాశ పడుతున్నారని , డీడీలు తీసిన వారికి వెంటనే గొర్రెల మంజూరు చేయాలని జిల్లా గొర్రెల పెంపకం దారుల అధ్యక్షులు , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు . శనివారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఒకవేళ ప్రభుత్వం మారితే మాకు గొర్రెలు రాకుండా కట్టినడీడీల పోతాయేమోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు . డీడీలు కట్టించడం ఎన్నికల స్టంటు లాగా ఉందని మల్లిబాబు యాదవ్ అన్నారు. కురుమ యాదవ బంధ్ ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు కేటాయించాలని , గతంలో ఇచ్చిన హామీల మేరకు గొర్రెలకు వెంటనే షెడ్లు ఏర్పాటు చేయాలని , గొర్ల కాపర్లకు ప్రమాదం జరిగితే పది లక్షలు ఇన్సూరెన్స్ , 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 3000 పెన్షన్ ఇవ్వాలి , 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సంఘం సభ్యత్వం కల్పించాలి , నిరుపేద యాదవులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి , ఖమ్మంలో ఉన్న చేపల మార్కెట్ను స్లాట్ హౌస్ గా యాదవులకు కల్పించాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ పల్లెబోయిన. శ్రీనివాసరావు , కార్యదర్శి భూదే . భద్రయ్య , నూకల వెంకన్న ముత్తెబోయిన రామ్మూర్తి , ప్రెసిడెంట్ దొంతెబోయిన ఉపేందర్ , బట్ట కోటేశ్వరరావు , మందా నాగేశ్వరరావు , బండారి ప్రభాకర్ , మేడుదుల్ల మల్లేష్ , జోనెపోయిన పాపయ్య పాల్గొన్నారు .

## మధుబాల, బాలు రాణి ఈవెంట్స్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా అభిమానులకు సత్కారం

మేడిపల్లి, మే13 (ప్రజాపాలన ప్రతినిధి):ఎల్బీనగర్లోని ఓ ఫంక్షన్ హాల్



లో మధుబాల బాలు రాణి ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో దేవరకొండ సతీష్, బాలు గౌడ్ రాజు యాదవ్ గోల్డ్ శ్రీనివాస్ ల సహకారంతో టిక్ టాక్ ఇన్స్టాగ్రామ్, మోజ్ వంటి సోషల్ మీడియా మధ్యమాలలో అత్యధిక అభిమానులు వున్నవారిని సత్కారిచారు. నెల్లూరు శ్రీదేవి డ్రామా కంపెనీ, సంధ్య, రెహమాన్, బాలు మాస్టర్, ఉప్పల్ బీకు రవి సురేఖ, నిర్మల, తిరుపతి, శేఖర్. బషీర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. అదే వేదిక పై గోల్డుమాన్ గా పేరొందిన ధర్గ చిన్న గౌడ్ చేతుల మీదుగా నింగి నెల మేము సైతం స్వచ్ఛంద సంస్థ యెక్క క్యాలెండర్ ని ఆవిష్కరణ చేశారు. ప్రధాన కార్యదర్శి అరుణ బంగారం తన టీం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు అట పాటల తో కార్యక్రమకి వచ్చిన జానవాహిని ని అలరింప చేశారు.

## కర్ణాటకలో మత రాజకీయాలు చేయాలనుకున్న బిజెపికి తగిన గుణపాఠం: పిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్



బోనకల్, మే13 ప్రజా పాలన ప్రతినిధి:కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ను దాటి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తూ మండల ప్రధాన కేంద్రంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.విజయోత్సవ సభలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో గెలుపొందిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్ణాటక గెలుపు దేశంలో వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మలుపు అవుతుందని అన్నారు.మత రాజకీయాలు చేయాలనుకున్న బిజెపికి కన్నడిగులు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని ఈ విజయంతో రెట్టించిన ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ, నాయకులూ,కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ దేశంలో బిజెపికి గోరి కట్టే రోజులు మొదలయ్యాయని అందుకు నిదర్శనమే కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు అని కీర్తించారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా భారీ సంఖ్యలో స్థానాలు కైవశం చేసుకుని విజయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, వైస్ ఎంపీపీ గూగులోతు రమేష్,డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరావు,గాంధీ పదం నాయకులు పాసంగుల కోటేశ్వరరావు,వట్టికొండ రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్,మల్లికార్జున్ రావు, భూక్య బద్రు నాయక్, సేవాదళ్ మండల అధ్యక్షుడు చింతేటి సురేశ్, జనప్రియ కుమార్ యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు

**టపాసులు పేల్చి స్వీట్స్ పంచి పెట్టి బైక్ ర్యాలీలో ఆనందంగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**





మధిర మే 13 ప్రజాపాలన ప్రతినిధి:కర్ణాటక ఫలితాలపై మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసురం శెట్టి కిషోర్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో కూడా కాంగ్రెస్ ఇదే విజయఢంకా మోగించనుంది అన్నారు. మత రాజకీయాలకు చోటు లేదని తాజా ఫలితాలను భట్టి స్పష్టమైందన్నారు. నడ్డా, అమిత్, మోదీ వంటి నేతలు ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీ కి ఓటర్లు పట్టం కట్టారన్నారు. బీజేపీకి కాలం చెల్లిందని పేర్కొన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని కర్ణాటక ప్రజలు గద్దె దింపారని వివరించారు.. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తున్నాయని కర్ణాటక ఫలితాలు తెలంగాణలో కూడా పునరావృతం అవుతాయి అని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని సోనియమ్మ కలలు కన్న బంగారు తెలంగాణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మున్సిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మదార్ సాహెబ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లితుమటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లిబాణావత్ వెంకటరమణా నాయక్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావులి లిముప్ప వెంకయ్య బాబులి లిపారుపల్లి విజయ్ కుమార్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ ఫయాజ్లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యలి కాంగ్రెస్ నాయకులు లిజింకల కోటేశ్వరరావు, అల్లాడి గోపాలరావు, పగిడిపల్లి డేవిడ్ ఆదూరి శీను, బోల్లేదు రాజేంద్ర, జమిల్ పాష, ఆవుల కిరణ్, కరీముల్లా, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరం చక్రి, ఉట్ల రాంబాబు, సంపసాల రామకృష్ణ,కొల శంకర్ రావు,బొర్రా శ్రీను...లి మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో టీఆర్ఎస్‌లో గుబులు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి కర్ణాటకలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో తాండూర్ నియోజకవర్గం లోని టిఆర్ఎస్ నాయకులు గుబులు మొదలైంది .టిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు పాల్పడుతుందని ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదలకు ఏమి ఇవ్వలేని ప్రభుత్వం భూమి గల వారికి వేలాది రూపాయలను దానం చేసిందని ప్రజలు టిఆర్ఎస్ పార్టీపై నిరాశతో ఉన్నారు.అదేవిధంగా ఇప్పటివరకు ఇళ్ల పంపిణీ ఇలా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ప్రారంభమే కాలేదు అదేవిధంగా కళ్యాణ్ లక్ష్మి పథకం లోను లోపాలను గుర్తించారు మొదటి వివాహంచేసుకున్న వారికి లక్షకు పైగా రూపాయలు ఇచ్చి రెండో వివాహం చేసుకున్న వారికి ఎలాంటి కార్యక్రమాన్ని పథకాన్ని తీసుకురాలేదు. అదేవిధంగా దళిత బంధు అనరులకు స్వాగతం పలికింది. నిరుపేదలకు అందాల్సిన పథకాలు బడాబాబులకు జేబులు నింపాయి .తాండూర్ టిఆర్ఎస్ పార్టీలో టికెట్ కోసం పోటీ చేస్తున్న ఎమ్మెల్యే పైలెట్ పోయెత్ రెడ్డి ఎమ్మెల్సీ వర్గం పట్నం మహేందర్ రెడ్డి వర్గాల మధ్య పొమ్ములాటలు జరిగిన విషయం ప్రజలకు విరక్తి కలిగింది. ఈసారి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారతీయ బహుజన్ సమాజ్ పార్టీ ఇక్కడ గట్టి పోటీ చేస్తున్న చేస్తున్న కారణంగా కాంగ్రెస్ కూడా పోటీకి అంటున్నడంతో టిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో గుబులు మొదలయ్యింది.

## ఇంటర్ స్టేట్ ర్యాంకర్లకు ఘన సన్మానం



మంచిర్యాల టౌన్, మే 13, ప్రజాపాలన: తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో నివాసం ఉంటూ అపార్ట్మెంట్లో వాచ్మేన్ గా పనిచేస్తున్న శ్రీరాముల వెంకన్న – రాజేశ్వరి ల కూతురు శ్రీరాముల హారిక మందమర్రి ప్రభుత్వ విద్యా సంస్థ అయిన మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాల లో చదువుతూ రాష్ట్ర స్థాయి లో ఇంటర్మీడియట్ ఎం పి సి మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్, బోయిన అక్షయ్ కుమార్ 464 మార్కులు సాధించిన సందర్భంగా ఇరువురిని ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా ఇట్యాల కిషన్ డాక్టర్ రాజ్ కిరణ్ లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత చదువుల నిమిత్తం తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.ఇతర పేద బీసీ విద్యార్థులు ఎవరైనా వారికి తెలంగాణ జాగృతి అండదండలు ఉంటాయని జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు వైద్యభాస్కర్ పట్టణ కార్యదర్శి వెన్నంపల్లి రవి యువజాగృతి అధ్యక్ష మంచర్ల సదానందం , సీనియర్ బీసీ నాయకులు పడాల రామన్న, కొట్టాల మల్లేష్ మేకల రామన్న, బింగి సుధాకర్ , ఏదునూరి రమేష్, శ్రీపతి బాబు, శ్రీపతి సురేష్, మహేష్, కిషన్,వైద్య రవి, సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## లౌకికతత్వానికి నిదర్శనం కర్ణాటక గెలుపు

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 మే ప్రజాపాలన : లౌకికతత్వానికి నిదర్శనమే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాన్ని కైవసం చేసుకుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ని ఎన్టీఆర్ చౌరస్తాలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ సాధించిన సందర్భంగా బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే పార్టీలకు కర్ణాటక ఎన్నికలు చెంపపెట్టులాంటివన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పే అవకాశాలు త్వరలో రానున్నాయని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రజా సమస్యలను పరిష్కరించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను సామాజికంగా ఆర్థికంగా విద్య వైద్యపరంగా అభివృద్ధి చేసినప్పుడే ఆదరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డిపేట్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, ఎర్రవల్లి జాఫర్, పెండ్యాల అనంతయ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతి నిధి, అశ్వారావుపేట మండలంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయ సమావేశంలో కర్ణాటక ఎన్నికల ఓట్ల లెక్కింపులో తోలుత బిజెపి కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటి కొనసాగిందిఅని చివరకు కర్ణాటకలోని ఎన్నికల ఫలితాలో బిజెపిపై కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ గెలిచిన సందర్భంగా కేక్ కట్ చేసి పంచినారు పార్టీ కార్యాలయం ముందు టపాసులు కాల్చి సంతోషాన్ని వ్యక్తపరిచినారు స్థానిక రింగ్ రోడ్ సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో బిజెపికి పతనం మొదలైందని బిజెపి మతతత్వ పార్టీ అని జీఎస్టీ ప్రవేశపెట్టి ప్రజలను చాలా ఇబ్బందులు గురి చేశారు. ప్రజల సమయం వచ్చినప్పుడు తీర్పును ఇస్తారని దేశ భవిష్యత్తు మార్పు కోరుకునే విధంగా కర్ణాటక ఎన్నికలలో ప్రజలు తీర్పును ఇచ్చారని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణలోని టిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు. ఎస్కే పాషా . వేముల భారతి సత్యవరపు బాలయ్య. మేక అమరనాథ్ .తగరం రాజేష్.. చల్లా రమాదేవి. మందపాటి వజ్రమ్మ .తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ .. సంబరాలు



ఎర్రుపాలెం మే 13 శనివారం (ప్రజాపాలన ప్రతినిధి): నేడు ఎర్రుపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కర్ణాటకలో సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంలో విజయోత్సవ ర్యాలీలతో అంబరాన్ అంటే సంబరాలను ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు జరుపుకున్నారు .కర్ణాటక ఫలితాలపై మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆనంద ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ విజయ దంక మోగించడం ఖాయమన్నారు. మత రాజకీయాలకు తావు లేదని తాజా ఫలితాలను బట్టి స్పష్టమైన మెజార్టీతో ప్రజా ఓటర్లు తీర్పునిచ్చారు.నడ్డా, అమిత్, మోడీ ,వంటి నేతల ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారని సంతోషాన్ని తెలియజేశారు. బిజెపి కాలం చెల్లిందని అవినీతి ప్రభుత్వానికి కర్ణాటక ప్రజలు గట్టి తీర్పునిచ్చారు. అలాగే తెలంగాణలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు.కర్ణాటక ఫలితాలు తెలంగాణలో కూడా పునరావతమవుతాయని, సోనియమ్మ కలలు కన్నా బంగారు తెలంగాణ తధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పిసి సి సభ్యులు %౦% ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం .శ్రీనివాసరెడ్డి ,హనుమకొండ భార్గవ్ నాయుడు, పి ఎస్ సి ఎస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ పాషా ,ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావతి శ్రీను, గాంధీ పదం అధ్యక్షులు రావురి నాగబాబు, సర్పంచి బూసుపల్లి వెంకటరెడ్డి ,టౌన్ యూత్ నాయకులు సోరంశెట్టి రాజేష్, షేక్ షాభాషా, నాయకులు గుడేటి బాబురావు, నంద్రు జనార్ధన్, దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ ఏడుకొండలు ,మెట్టు కృష్ణ ,ఉప సర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్ ,ప్రసాద్, దోమందులు వీరయ్య, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ ప్రభాకర్ రావు ,గూడెం మోహన్ రావు, ఇనపనూరు ఏసోబు, గట్టిగుండి కమలాకర్, సగ్గుర్తి వెంకటనారాయణ, సంజీవరావు, గోపాల్ రెడ్డి ,ముంగి గోపయ్య, శేఖర్,తదితర కాంగ్రెస్ నాయకులు .ఈ విజయోత్సవంలో పాల్గొన్నారు .

## కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని చేకూర్చిన కర్ణాటక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు: బూదాల.జోసెఫ్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలపై కర్ణాటక ప్రజలు సంపూర్ణ విశ్వాసం. చూపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు.. ఎ.ఐ.యు. డబ్ల్యూ.ఇ.సి.విజయవాడ సిటీ అధ్యక్షులు బూదాల. జోసెఫ్ మాట్లాడుతూ.కర్ణాటక ఎన్నికల ఫలితాలపై శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు, కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉంచారన్నారు. ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టడానికి తోడ్పడిందన్నారు. జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలు ఆయనతో నడిచారన్నారు. కర్ణాటక ప్రజలు భారతీయ జనతా పార్టీని పూర్తిగా తిరస్కరించారన్నారు. భావోద్వేగ పూరితమైన రాజకీయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు అనుకూలంగా ఉండరని కర్ణాటక ఎన్నికలు నిరూపించాయన్నారు. డబ్బు ప్రభావం కర్ణాటక ఎన్నికలలో పనిచేయలేదన్నారు. కర్ణాటక ఎన్నికలు రానున్న మిగతా రాష్ట్రాలు ఎన్నికలపై కచ్చితంగా ప్రభావం చూపుతాయని. ఎ.ఐ.యు.డబ్ల్యూ.ఇ.సి.విజయవాడ సిటీ అధ్యక్షులు బూదాల.జోసెఫ్ అన్నారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉంచిన కర్ణాటక ప్రజలకు, పార్టీ గెలుపును తన భుజస్కందాలపై వేసుకున్న కర్ణాటక కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## గజ్జల కృష్ణవేణికి సన్మానం



నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి: ఊటుకూరులో గల శంకర్ నగర్ గిరిజన కాలనీలో ఈరోజు ఎన్ టి ఎఫ్ మండల స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య మాట్లాడుతూ 11వ తారీఖున విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ గారు జిల్లా అధ్యక్షులు అందరికీ గిరిజనులు సమస్యలపై ఎన్ టి ఎఫ్ ఏ విధంగా నిబద్ధతతో పనిచేయాలో సూచించారు ఆ విషయాలను ఈ మండల స్థాయి సమావేశాలలో మండల స్థాయి నాయకులకు తెలియజేయడం జరిగింది అలాగే ఇతర దేశాలలో స్థిరపడి గిరిజన బిడ్డల కోసం తన వంతు ఆర్థిక సహాయం చేస్తున్న గిరిజన ఆడపడుచు గజ్జల కృష్ణవేణి గారికి ఈ సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగింది అలాగే నూతనంగా ఎన్నుకున్న ఎన్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్ గారిని చైర్మన్ దాసరి పోలయ్య గారు ఏకశిరి లోక్ సాయి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో ఉన్న గిరిజన ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ఎన్ టి ఎఫ్ ఏ విధంగా కృషి చేయాలో చర్చించడం జరిగినది ఈ సమావేశంలో తోటకూర శ్రీకాంత్ సాగర్ అల్లూరయ్య వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభయాత్ర ర్యాలీ లో పాల్గొని తన్మయత్నం పొందండి.....




కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి: : ఆదివారం కనిగిరి లో జరుగు హనుమాన్ శోభా యాత్ర ర్యాలీ ని అధిక సంఖ్య లో హిందూ సోదరులు, సోదరిమణులు పాల్గొని జయప్రదం చేయవలసిన దిగా హనుమాన్ శోభా యాత్ర కమిటీ సభ్యులు కోరారు. ఈ శోభయాత్ర ర్యాలీ కనిగిరి గార్లపేట రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యి శంఖవరం అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ముగు స్తుందని తెలిపారు. కావున కనిగిరి పుర ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని శోభా యాత్ర ర్యాలీ ని జయప్రదం చేయవలసినది హనుమాన్ శోభయాత్ర కమిటీ సభ్యులు కోరినారు

## హైదరాబాద్‌లో ఫేక్ కరెన్సీ ముఠా గుట్టురట్టు..

హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: నకిలీ నోట్ల దందాకు చెక్ పెట్టేందుకు పోలీసులు ఎన్ని రకాల కఠిన చర్యలు చేపట్టినా.. ఏదో కొత్త మార్గాన్ని ఎంచుకొని నిందితులు రెచ్చిపోతున్నారు.. తాజాగా ఇలాంటిదే ఓ భారీ ఫేక్ నోట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నకిలీ కరెన్సీని తయారు చేస్తున్న అంతర్రాష్ట ముఠాను శంషాబాద్ పోలీసులు ఇవాళ అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా దగ్గర నుంచి మొత్తం రూ. 11 లక్షల కరెన్సీని స్వాధీనం చేసుకున్నాట్లు శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి వెల్లడించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకి చెందిన తోమండ్ర రంజిత్ సింగ్, కొవ్వూరుకి చెందిన మలస్ల మోహన్ రావుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు..

# మతోన్మాద బిజెపికి తగిన గుణపాఠం చెప్పిన కర్ణాటక ప్రజానీకానికి అభినందనలు

### కర్ణాటక ఎన్నికలు దేశ రాజకీయాలలో పెను మార్పుకు సంకేతమే...

### పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): కర్ణాటకలో ఏం జరుగుతుందని ఎదురుచూసిన దేశ ప్రజలకు కర్ణాటక ఓటర్లు స్పష్టమైన తీర్పును ఇచ్చారని,తిరుగు లేదని విర్రవీగిన బిజెపి మతోన్మాద నడ్డి విరిచి కర్ణాటక ప్రజలు దేశం మొత్తానికి దారి చూపించారన్నారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యారావు.గతంలో ఏ ప్రధానమంత్రి చేయని విధంగా అన్ని తానై నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా, కర్ణాటక రాష్ట్ర బిజెపి నాయకులు ఎవరు కూడా ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించకుండా నేరుగా ఢిల్లీ బిజెపి నాయకులు రంగంలో దిగినా చావు దెబ్బ తప్పలేదన్నారు.మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విభజించటానికి బిజెపి నాయకులు అన్ని రకాల ప్రయత్నాలు చేశారన్నారు.బహుశా ఓడిపోతున్నామని తెలిసే కావచ్చు తన చివరి అస్త్రమైన మత ఉన్మాద నినాదం జై భజరంగ భలి అంటూ ఓటెయ్యండి అని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వటం దుర్మార్గమైందన్నారు.రాజ్యాంగానికి, లౌకిక తత్వానికి, ప్రజాస్వామ్యానికి ఇదొక మాయని మచ్చ అని,అతనిపై కేసు పెట్టకుండా ఎన్నికల కమిషన్ నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండటం చట్టం అధికార పార్టీ చుట్టం అని నిరూపించడమే అని తెలిపారు. 224 శాసనసభ్యుల్లో 136 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ఈ ఎన్నికలు 2024 లో దేశంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఒక రిహార్సల్స్ లాంటివని,ప్రధాన పార్టీల లోని నాయకులందరూ ఐక్యంగా ఉండటం, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆ బలమైనటువంటి పార్టీని బలపరచడం జరిగితే బిజెపిని సులభంగా ఓడించవచ్చని కర్ణాటక ప్రజలు నిరూపించారని తెలిపారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన దక్షిణ మధ్య రైల్వే యొక్క నాల్గవ భారత్ గౌరవ్ రైలు

**ప్రయాణీకుల నుండి 100% ప్రోత్సాహంతో భారీ స్పందన**

**ఇప్పటి వరకు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మొత్తం 1,871 ప్రయాణికులు ప్రయాణించారు**



హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే నుండి భారత్ గౌరవ్ రైలు ద్వారా ప్రయాణించే రైలు వినియోగదారుల నుండి 100% ప్రోత్సాహాన్ని కలిగి ఉండటంతో భారీ స్పందనను పొందుతూనే ఉంది. టూరిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌గా యత్రికులనుండి విశేషమైన ఆదరణ పొందిన ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల నుండి రైలు ప్రయాణీకులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తూ ప్రారంభించబడింది. ఈ రైలు ఇప్పటివరకు 3 ట్రిప్పులను పూర్తి చేసిన అనంతరం ఈ రోజు అనగా మే 13, 2023 సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 4వ ట్రిప్‌ను ప్రారంభించింది. ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని రైలు ప్రయాణీకులకు దేశంలోని తూర్పు






%ఒ% ఉత్తర భాగంలోని పురాతన మరియు చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. సికింద్రాబాద్‌తో పాటు, రెండు తెలుగు రాష్ట్రాలలో కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్ల కోట వంటి మొదలైన 8 స్టేషన్లలో రైలు బోర్డింగ్ / డి-బోర్డింగ్ సౌకర్యాన్ని అందిస్తుంది. యాత్రికులు 8 రాత్రులు / 9 పగల్లు రోజుల వ్యవధిలో పూరీ, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగ్‌రాజ్ వంటి ముఖ్యమైన ప్రదేశాలకు తీసుకెళ్తారు . ఈ రైలు లో ప్రయాణించే ప్రయాణీకులకు ఒక అపూర్వ అవకాశం ఏమిటంటే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మాత్రమే కాకుండా, మార్గంలోని వివిధ స్టేషన్ల నుండి కూడా ప్రయాణీకులు భారత్ గౌరవ్ రైలు సేవలను పొందేందుకు ముందుకు వచ్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మొత్తం 1,871 మంది రైలు ప్రయాణికులు ప్రయాణించగా , మరో 961 మంది రైలు ప్రయాణికులు రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర స్టేషన్ల నుండి ప్రయాణికులు ఈ ద్వారా తమ ప్రయాణాన్ని కొనసాగించారు . ఈ రైలులో ప్రయాణీకులకు 2 AC (1), 3 AC (3) మరియు స్లీపర్ (7) మిశ్రమ కూర్పుతో AC మరియు నాన్-ఎసి తో కూడిన సౌకర్యాన్ని అందిస్తుంది. అన్ని సెగ్మెంట్లలలో విశేషమైన ఆదరణను పొందుతూ సికింద్రాబాద్ స్టేషన్‌తో పాటు వెళ్లే రెండు స్టేషన్‌ల నుండి రైలు ప్రయాణికులు AC మరియు నాన్-ఎసి రైలు సేవలను పొందటం జరిగింది . సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 620 మంది రైలు ప్రయాణికులు ఏసీ రైలు సేవలను పొందగా, మరో 354 మంది రైలు ప్రయాణికులు మార్గంలో ఉన్న వివిధ స్టేషన్ల నుండి తమ ప్రయాణాన్ని కొనసాగించారు . అదేవిధంగా, సికింద్రాబాద్ స్టేషన్ నుండి 1251 మంది రైలు ప్రయాణికులు నాన్-ఎసి రైలు సేవలను పొందగా, మరో 607 మంది ప్రయాణికులు మార్గంలోని వివిధ స్టేషన్ల గుండా వెళ్లే స్టేషన్లల నుండి ఈ సేవలను పొందారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ..దక్షిణ మధ్య రైల్వే నుండి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు యొక్క అన్ని సేవలకు ప్రయాణీకుల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. యాత్రికులు తమ వ్యక్తిగతంగా రూపొందించుకునే వ్యక్తిగత ప్రయాణ ప్లాన్ చేయడంలో ద్వారా కలిగే ఇబ్బందులు పడకుండా ఈ రైలు ద్వారా సాంస్కృతికంగా ప్రముఖ మరియు చారిత్రక ప్రదేశాలను సందర్శించడానికి భారత్ గౌరవ్ రైలు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.



## కాడారం వినయ్ కుమార్ కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు



హైదరాబాద్ 13 మే ప్రజాపాలన : బంజారాహిల్స్ రోడ్ నెంబర్ వన్ లోని కాజా మెన్షన్ కన్వెన్షన్ సెంటర్ నందు పంజాగుట్ట విగ్రహ్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారం వినయ్ కుమార్ అన్నగారి కుమార్తె శ్రావణి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శ్రీధర్ రావు,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు భైండ్ల శ్రీనివాస్,బలవంత్, మహేశ్వరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మామూళ్ల మత్తులో జరుగుతున్న విద్యాశాఖ అధికారులు, పుస్తకాల అమ్మకం నిబంధనలకు విరుద్ధం: మల్లెల ప్రసాద్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: చైతన్య, నారాయణ, విద్యా, సంస్థలలో ఇష్టానుసారంగా పాఠ్య పుస్తకాలు 7.500/ నుంచి 20.500 /రూపాయల వరకు కేవలం పాఠ్య పుస్తకాలకు మాత్రమే విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. పాఠశాలలో లేక కళాశాలలో పాఠ్య పుస్తకాలు అమ్మడం విద్యా, యొక్క చట్టం కు విరుద్ధమైనప్పటికీ ఈ విషయం తెలిసిన డి ఈ ఓ ఆర్ ఐ ఓ మాముళ్ళ మత్తులో మునిగి తేలుతూ కేవలం ప్రకటనలకు మాత్రమే అంకితమయ్యారు, ఇప్పటికైనా ఈ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠ్యపుస్తకాల అమ్ముతున్న చైతన్య,నారాయణ విద్యాసంస్థలపై స్పందించి ఇప్పటికైనా చైతన్య, నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం,

## దుర్గమ్మను దర్శించుకున్న హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి:శ్రీ అమ్మవారి ఆలయమునకు విచ్చేసిన రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతుల వారు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వీరికి ఆలయ వేదపండితులువేదాశీర్వచనం చేయగా, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటంఅందజేసినారు. ఆలయ చైర్మన్ పాటుగా ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు గార్లు ఉన్నారు.

## మల్లాది బాలాత్రిపుర సుందరమ్మకి నివాళులర్పించిన ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కోగంటి సత్యం



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాతృమూర్తి మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ 01/05/2023 తేదీన స్వర్గస్తులయ్యారు వారి చిత్రపటానికి నివాళి అర్పించి ,కుటుంబ సభ్యులను .పరామర్శించి. సూపర్ స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరి రావు , ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ఫ్యాన్స్ అధ్యక్షుడు సుధా స్వామి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు..బొప్పన భువన్ కుమార్. ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్. చిన్నబాబు. న్యాయవాది సంపర శ్రీనివాసరావు. పెట్టేటి రాజశేఖర్. కృష్ణ మహేష్ ఫ్యాన్స్ సీనియర్ అభిమాని ఎన్ ఎస్ ఆర్ .సోషల్ మీడియా కన్వీనర్ మీసాల సత్యనారాయణ.పొట్లూరు రవి పలువురు పెద్దలు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యన్ని తెలిపారు.

## చంద్రన్న పాలనలో నాగవంశీ కులస్తులకు ఉన్నతమైన గౌరవం దక్కింది: బోండా ఉమా

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే. టిడిపి పొలిట్ బ్యూరో. సభ్యులు.బోండా.ఉమామహేశ్వరరావు



మరియు నాగవంశ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు. ఎరుబోతు.రమణారావు. ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాల నాగవంశ సాధికార సమితిల నూతన కమిటీలనుప్రకటించి ,పరిచయం చేయటం జరిగింది.ఈ సందర్భంగా రాబోయే టీడీపీ ప్రభుత్వంలో నాగవంశ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించి నాగవంసీయుల అభివృద్ధికి కృషి చేస్తానని.బోండా ఉమా హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎరుబోతు.రమణారావు. మాట్లాడుతూ నాగవంశీయుల ఐక్యత, అభివృద్దే తన అజెండా అని రాబోవు టీడీపీ హయాంలో ,బీసీ రుణాలు మంజూరు చేయించి మన సామాజికవర్గానికి తనవంతుగా ఎనలేని కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా కృష్ణా జిల్లా నాగవంశ సాధికార సమితి కన్వీనర్ మొకర.సోము నాయుడు,సెంట్రల్ నియోజకవర్గ సాధికార సమితి కన్వీనర్ రాబిల్లి.రాజు లను నియమించటం జరిగింది మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా,విజయవాడ. నాగవంశనాయకులు ,మహిళలు. నూతన కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

# ఏడాది పాటు గులాబీ ఉత్సవాలు..




హైదరాబాద్, మే 13, :తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయి పదో ఏట అడుగు పెడుతున్న సందర్భంగా 'దశాబ్ది ఉత్సవాల' నిర్వహిణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. 2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడగా.. 2023 జూన్ 2వ తేదీన పదో వసంతంలోకి అడుగుపెడుతోంది. ఈ క్రమంలో గత తొమ్మిదేళ్ల అవలోకనాన్ని గుర్తుచేసుకుంటూ.. ఉత్సవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.రాష్ట్రం ఏర్పడిన రోజున వివిధ రంగాల్లో తెలంగాణ పరిస్థితి, ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను గణాంకాలతో సహా ప్రజల ముందుంచాలని భావిస్తోంది. ఎన్నికల ఏడాదికావడంతో.. క్షేత్రస్థాయిలో ఉత్సవాలతో ప్రజల మన్ననలు పొందాలనే ఆలోచనకు వచ్చింది. ఈ కార్యక్రమానికి జూన్ 1వ తేదీన శ్రీకారం చుట్టనున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ఏటా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ ఏడాదిలో సాధించిన పురోగతికి సంబంధించిన వివరాలను అన్ని శాఖలు ప్రభుత్వానికి అందజేసేవి. ఈసారి కూడా అలా వివరాల సేకరణపై ఆర్థిక శాఖ దృష్టి పెట్టింది. అయితే ఒక్క ఏడాది కాకుండా.. గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని శాఖల పరిధిలో జరిగిన పురోగతి వివరాలను సేకరిస్తోంది. ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ప్రతి శాఖ నుంచి పూర్తిస్థాయిలో వివరాలు తెప్పించు కుంటున్నారు. రెండు రోజుల్లో డేటా పంపాలని ఆర్థిక శాఖ నుంచి అన్ని శాఖలకు సమాచారం అందింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రత్యేకంగా ఈ పనిని పర్యవేక్షిస్తున్నారు. సేకరించిన వివరాలను ప్రత్యేకంగా క్రోడీకరించనున్నారు. సీఎస్ సూచనల మేరకు ప్రతి శాఖతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన సావనీర్‌లను రూపొందించే పనిలో ప్రభుత్వ యంత్రాంగం నిమగ్నమైంది. ఈ సావనీర్‌లు, కాఫీ టేబుల్ కేలండర్లలో ఆయా శాఖల్లో 2014 నాటి పరిస్థితి ఏమిటి? ప్రస్తుత పరిస్థితి ఏమిటన్న వివరాలను పొందుపరుస్తున్నారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇదే కసరత్తు జరుగుతోందితెలంగాణ ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చింది. ఆసరా పింఛన్ల పెంపు, రైతుబంధు, దళిత బంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సబ్సిడీ గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ, ధాన్యం ఉత్పత్తిలో రికార్డు, అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, మైనారి?ట, బీసీ గురుకులాల ఏర్పాటు వంటివి.. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య రంగాల్లో అనేక మార్పులు తీసుకువచ్చాయి. ఈ పథకాలకు సంబంధించిన గణాంకాలతో పాటు.. వాటి అమలు ద్వారా వచి?చన మార్పును కళ్లకు కట్టినట్టు ప్రజలకు వివరించేలా ఈ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల మనన్నలు పొందేలా..ఎన్నికల ఏడాది కావడంతో గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ద్వారా వారి మన్ననలు పొందడమే ఈ దశాబ్ది ఉత్సవాల ఉద్దేశమని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఏ పథకం అమలు చేసినా గణంకాలు మారుతుంటాయని.. కానీ ఆయా పథకాలు, ప్రాజెక్టుల ద్వారా సమాజంలో వచి?చన మార్పును వివరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రజలకు పాలనను చేరువగా తీసుకువచ్చామని.. ప్రతీ జిల్లాలో సమీకృత కలెక్టరేట్ల ద్వారా జిల్లా అధికార యంత్రాంగమంతా ఒకేచోట ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని వివరించనున్నట్టు సమాచారం. అద్భుతంగా నిర్మించిన నూతన సచివాలయం, తెలంగాణ ఏర్పాటుకు స్ఫూర్తి నిచి?చన బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహ స్థాపన, తెలంగాణ ఉద్యమం, అమరుల త్యాగాలను గుర్తుచేసుకునేలా అమరవీరుల స్మారకం, అమరజ్యోతి వంటి వాటిని సగర్వంగా చాటాలని భావిస్తున్నట్టు తెలిసింది.దశాబ్ధి ఉత్సవాలను ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది జూన్ 2వ తేదీ వరకు నిర్వహించాలని.. చివరి రోజున ప్రత్యేకంగా వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ మధ్యలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో.. తొలుత ఈ ఏడాది జూన్ 1 నుంచి వారం రోజుల పాటు ఉత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ వారం రోజుల పాటు గ్రామస్థాయి నుంచి హైదరాబాద్ దాకా వివిధ దశల్లో ఉత్సవాలు నిర్వహించాలని భావిస్తోంది. దీనికి సంబంధించిన రూట్‌మ్యాప్‌ను ప్రభుత్వ వర్గాలు త్వరలో ఖరారు చేయనున్నాయి. బడ్జెట్ లో భారీ కేటాయింపు రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణలో భాగంగా 2023-24 బడ్జెట్‌లో ఐ అండ్ పీఆర్ డిపార్ట్ మెంట్‌కు సుమారు వెయ్యి కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపులను ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు ఖర్చు చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో రెండింటికి ప్రభుత్వ ప్రచారం కలిసి వస్తుందని భావిస్తోంది.ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి ముందే విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేవట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. సమాచార శాఖకు కేటాయించిన బడ్జెట్ నాలుగు నెలల్లో ఖర్చు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం తరపున చేస్తున్న ఖర్చు అనే విమర్శలు కూడా లేకపోలేదు.తెలంగాణలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐ అండ్ పీఆర్ శాఖపై ఏనాడు పెద్దగా దృష్టి పెట్టని ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలో రెండు, మూడు సార్లు ఆ శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అర్థమయ్యే తీరుగా ప్రచారం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఆ ప్రచారం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం ఉపయోగపడే విధంగా డిజైన్ చేయాలని సూచించినట్లు తెలుస్తోందిరాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబరులో షెడ్యూలు విడుదల కావొచ్చు. ఈ లోపు ప్రభుత్వం తరుపున ప్రకటనల రూపంలో భారీగా ఖర్చు పెట్టాలని యోచిస్తోంది. ఈ డబ్బును ఎలా ఖర్చు చేయాలి? ఏయే రాష్ట్రాల్లో ఖర్చు చేయాలి? అనే అంశాలపై సీఎం కేసీఆర్ స్వయంగా కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ప్రభుత్వం నుంచి ప్రకటనలకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయడానికి అవకాశం ఉండదు. షెడ్యూల్ కన్నా ముందే వాటిని ఖర్చు చేయాలని భావిస్తున్నారు.

## తెరపైకి లగ్జరీ కార్ల స్కాం



హైదరాబాద్, మే 13, :తెలంగాణలో మరో లగ్జరీ కార్ల స్కాం వెలుగు చూసింది. హైదరాబాద్‌లో బడా బాబులకు ఈడీ నోటీసులు అందాయి. లగ్జరీ కార్ల కొనుగోలుదారులపై ఈడీ నిఘా పెట్టింది. టాక్స్ చెల్లించని వ్యాపారులపై విచారణ నిర్వహించారు. కోట్ల విలువైన కార్లను బినామీ పేర్లతో కొనుగోలు చేసినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేసింది. లగ్జరీ కార్లు కొని వ్యాపారులు పన్నులు ఎగ్గొట్టారు. ఈ స్కాంలోనూ కేసినో కింగ్ గా ప్రసిద్ధి పొందిన చికోటి ప్రవీణ్ ప్రమేయం ఉన్నట్లుగా గుర్తించారు. చీకోటి ప్రవీణ్ తో పాటు నసీర్, మోసీన్ అనే వ్యక్తలకు ఈడీ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 15వ తారీఖున చికోటి ప్రవీణ్‌ను ఈడీ విచారించునుంది.గతంలోనూ ఇలాంటి స్కాం వెలుగు చూసింది. విదేశీ రాయబారుల పేరుతో ఖరీదైన కార్లను దిగుమతి చేసుకొని పన్నులు ఎగ్గొడుతున్న వ్యవహారంపై ముంబై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 'ఆపరేషన్ మాంటేకార్లో' పేరుతో 2021లో దర్యాప్తు నిర్వహించారు. హైదరాబాద్ నగరానికి చెందిన చాలా మంది ముంబై మీదుగా నుంచి కార్లు కొనుగోలు చేశారు. ఇవన్నీ టాక్సులు కట్టకుండా దిగుమతి చేసినవే. గడిచిన ఐదేళ్లలో ముంబై పోర్టుకు దిగుమతి అయిన 50 వరకూ కార్లలో చాలా మట్టుకు హైదరాబాద్ లో అమ్మారని డీఆర్ఐ అధికారులు కేసులు నమోదు చేశారు. కనీసం రూ.కోటిపైనే ధర ఉండే కార్లను ఎక్కువగా రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు సినీ తారలు కొనుగోలు చేస్తుంటారు. విదేశాల నుంచి తెప్పించే విలాసవంతమైన కార్లకు భారీగా పన్నులు చెల్లించాల్సిఉంటుంది. విలువపై 204 శాతం దిగుమతి సుంకం కింద చెల్లించాలి. అయితే దేశంలోని విదేశీ రాయబారులకు దీని నుంచి మినహాయింపు ఉంటుంది. దీన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు ఈ వాహనాలకు మారుమూల ప్రాంతాల్లో ఉన్న రవాణాశాఖ కార్యాలయాల్లో దళారుల్లో రిజిస్ట్రేషన్ చేయించేవారు. ఆ స్కాంకు ప్రస్తుతం .. చీకోటి ప్రవీణ్ కు నోటీసులు జారీ చేసిన స్కాంకు సబంధం ఉందేమో వెల్లడి కావాల్సి ఉంది. హైదరాబాద్‌లో లగ్జరీ కార్స్ కు.,. ముఖ్యంగా విదే శాల నుంచి దిగుమతి చేసుకున్న వాటికి కొదువలేదు. అయితే అవన్నీ టాక్సులు కట్టి దిగుమతి చేసుకున్నవేనా అన్నదానిపై సందేహాలు ఉన్నాయి. అందుకే లగ్జరీ కార్ల జాబితాను.. దగ్గర పెట్టుకుని ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఈ కేసులోనూ సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది. చీకోటి ప్రవీణ్ ఇప్పటికే కేసినో వ్యవహారంలో పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఆయనకు నోటీసులు జారీ చేయడంతో మొత్తం లెక్కలు బయటకు తెచ్చే అవకాశం ఉంది.

## డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్, మే 13, :తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి కొత్తగా బీఎస్సీ ఆనర్స్ కోర్సు అందుబాటులోకి రానుంది. 2023-24 విద్యాసంవత్సరం నుంచే 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు మరికొన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ కోర్సులో ప్రవేశాలు పొందిన విద్యార్థులు మూడేళ్ల తర్వాత కూడా ఆపేయవచ్చు.మూడేళ్ల తర్వాత నిలిపివేసిన విద్యార్థులకు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ డిగ్రీ ఇస్తారు. నాలుగేళ్లు పూర్తి చేసిన వారికి మాత్రం బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ డిగ్రీ ఇస్తారు. రెండేళ్ల క్రితం తొలిసారిగా పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో బీఏ ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. నిజాం కళాశాల, కోఠి మహిళా కళాశాల, బేగంపేట మహిళా, సిటీ కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. తాజాగా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌కు కూడా ఆనర్స్‌ను విస్తరించారు. విద్యార్థులను డిగ్రీ కోర్సుల వైపు మళ్లించేందుకు దేశవ్యాప్తంగా కసరత్తు జరుగుతోంది. ఇందులోభాగంగా కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. మార్కెట్ అవసరాలకు అనువైన కోర్సులను తెస్తున్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ 2.95 లక్షల మంది పాసయ్యారు. రాష్ట్రంలో 1.10 లక్షల ఇంజనీరింగ్ సీట్లుండగా, వీటిలో ఏటా 90 వేల మంది వరకు చేరుతున్నారు.మిగతా వాళ్లంతా డిగ్రీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, ఇంజనీరింగ్‌తో సమానమైన కంప్యూటర్ సైన్స్, డేటాసైన్స్ కోర్సులను ఉన్నత విద్యామండలి తెస్తోంది. ఈ ఏడాది నుంచి 11 డిగ్రీ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్‌ను ఆనర్స్ కోర్సుగా అందిస్తున్నారు. అయితే ఈ ప్రయత్నాలు ఏమేరకు ఫలితాలిస్తాయన్నది వేచి చూడాలని, ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,073 డిగ్రీ కాలేజీలుండగా, 4,68,880 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటా వీటిలో సగం కూడా భర్తీ అవ్వడం లేదు. దీంతో గత ఏడాది 3,86,544కు సీట్లను కుదించారు. అయినా భర్తీ అయినవి 2,12,818 మాత్రమే. ఈ నేపథ్యంలో అధికారులు ఈసారి మరో 82,336 సీట్లకు కోత పెట్టారు. కొత్త కోర్సులు పెట్టుకుంటే తప్ప సీట్లకు అనుమతించలేమని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్, డేటా సైన్స్ వంటి కోర్సులు కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే ఎక్కువగా పెడుతున్నారు.హైదరాబాద్ వంటి నగర ప్రాంతాల్లో ఉండే కాలేజీలు కొత్త కోర్సులను పెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీలు మాత్రం దీన్ని సాహసంగానే భావిస్తున్నాయి. కంప్యూటర్ కోర్సులు తెచ్చినా, అత్యధిక వేతనాలిచ్చి ఫ్యాకల్టీ సమకూర్చడం, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కష్టమనే ధోరణితో ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీల్లోని సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యార్థులు కూడా ఇంటర్ తర్వాత రాజధాని బాట పడుతున్నారు. డిగ్రీతోపాటు ఉపాధి లభించే కొన్ని సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్చుకోవచ్చనే యోచనతో ఉన్నారు.

సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులు చాలా వరకూ డిగ్రీ తర్వాత ఏదో ఒక ఉపాధిని ఎంచుకుంటున్నారు. కరోనా తర్వాత ఈ పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.

ఇంజనీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో సులభంగా స్థిరపడొచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. దీంతో సీఎస్‌ఈ, ఇతర కంప్యూటర్ సైన్స్ కోర్సుల వైపు వెళ్తున్నారు. గత ఐదేళ్లలో 90 శాతం విద్యార్థుల కౌన్సెలింగ్ ఆప్షన్లు ఈవిధంగానే ఉన్నాయి.

డిగ్రీలో కామర్స్ వైపు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అకౌంటింగ్‌తోపాటు, కంప్యూటర్ కోర్సులూ దీనికి అనుసంధానమై ఉన్నాయి. దీంతో ప్రైవేటు సెక్టార్‌లో డిగ్రీ తర్వాత స్థిరపడే వీలుందని భావిస్తున్నారు. గత ఏడాది దోస్త్‌లో కూడా 37 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను ఎంచుకున్నారు.

లైఫ్ సైన్స్‌కూ ఓ మోస్తరు డిమాండ్ పెరుగుతోంది. కార్పొరేట్ సెక్టార్‌లో ఉపాధికి అవకాశాలున్నాయుని విద్యార్థులు అంచనా వేస్తున్నారు. దీంతో 19 శుతం మంది లైఫ్ సైన్స్‌ను ఎంచుకుంటున్నారు. తర్వాత స్థానాల్లో ఆర్ట్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులున్నాయి.

### ప్రగతి భవన్, రాజ్ భవన్

# సద్దుమణిగినట్టేనా...?




హైదరాబాద్, మే 13,:తెలంగాణ గవర్నర్ తమిళసైకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరం చెరిగిపోయి, వివాదాలు కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభకు గవర్నర్ ప్రసంగించారు.అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అమోదించిన బిల్లులను గవర్నర్ అమోదించకుండా తన వద్దే ఉంచుకోవడంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టులో ఈ వ్యవహారం చర్చకు వచ్చిన సమయంలో గవర్నర్ కొన్ని బిల్లులకు అమోదం తెలపడంతో పాటు మరికొన్నింటిని వెనక్కి తిప్పి పంపారు. మరికొన్నింటిని న్యాయసలహా కోసం పంపారు. పెండింగ్ బిల్లులపై గవర్నర్ కార్యాలయం చర్యలు తీసుకోవడంతో సుప్రీం కోర్టు కూడా విచారణ లేకుండానే వివాదాన్ని ముగించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో కూడా మార్పు వచ్చినట్టు కనిపిస్తోంది. గురువారం భద్రాచలంకు రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ వెళ్ళారు.బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్‌లో భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకుని భద్రాచలంలోని శ్రీ కృష్ణ మండపంలో హెల్త్ అవేర్ నెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచలంలోని గిరిజన అభ్యుదయ భవన్ కు వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గత కొంత కాలంగా గవర్నర్ పర్యటనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కొద్ది నెలల క్రితం జరిగిన భద్రాచలం సీతారాము కల్యాణోత్సవాలకు సైతం గవర్నర్ వాహనంలోనే వేడుకులకు హాజరయ్యారు. ఇతర జిల్లాల పర్యటనలు, అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యేందుకు కార్లలోనే ప్రయాణించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినా హెలికాప్టర్ సమకూర్చలేదని గతంలో ఆరోపించారు. గవర్నర్ వ్యవహార శైలితోనే ప్రభుత్వం కూడా సహాయ నిరాకరణ చేసిందనే ప్రచారం జరిగిందిఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గవర్నర్‌తో అనవసర వివాదాలతో సమయం వృధా చేయడంపై ప్రభుత్వ పెద్దలు పునరాలోచన చేసినట్లు తెలుస్తోంది. గవర్నర్ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మునుపటి మాదిరి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది.రాజ్‌భవన్‌తో ఘర్షణ వైఖరి వల్ల సమయం వృధా కావడం తప్ప ఎలాంటి ఫలితం ఉండదని గ్రహించడంతోనే సామరస్య వైఖరి అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవాలన్నా, విధానపరమైన నిర్ణయాలను శాసనసభలో ప్రకటించి వాటిని బిల్లుల రూపంలో గవర్నర్‌కు పంపి అమోదింప చేసుకోవాలన్నా ఘర్షణ వైఖరితో అసాధ్యమని గుర్తించారు. అదే సమయంలో గవర్నర్ సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని గుర్తించడంతో మునుపటిలా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే గవర్నర్ పర్యటనలకు హెలికాప్టర్లు సమకూరుస్తున్నట్లు తెలుస్తోంది.

# సినిమా సొర్టి

## నేను అటువంటి వాళ్ళను మాత్రమే బ్లాక్ చేసాను: హరీష్ శంకర్



టాలీవుడ్ లో ప్రస్తుతం మంచి క్రేజ్ తో పలు సక్సెస్ఫుల్ సినిమాలతో దర్శకుడిగా ఆడియన్స్ యొక్క మెప్పుతో దూసుకెళ్తున్నారు హరీష్ శంకర్. తొలిసారిగా షాక్ సినిమా ద్వారా టాలీవుడ్ కి దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన హరీష్, ఆ తరువాత రవితేజ తో మిరపకాయ్, పవన్ కళ్యాణ్ తో గబ్బర్ సింగ్ వంటి పెద్ద సక్సెస్ఫుల్ సినిమాలు తెరకెక్కించి ఆడియన్స్ లో తనకంటూ ప్రత్యేక మాస్ కమర్షియల్ క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం మరొక్కసారి తన అభిమాన పవర్ స్టార్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ చేస్తున్నారు హరీష్.అయితే ఇటీవల కొన్నాళ్లుగా కొందరు నెటిజన్స్ ని ఆయన తన ట్విట్టర్ లో బ్లాక్ చేస్తుండడంతో ఒక అభిమాని ఈ విషయమై నేడు హరీష్ శంకర్ కి ట్వీట్ చేసారు. అయితే తాను వారిని బ్లాక్ చేసింది తప్పుగా మాట్లాడి పరుష పదజాలం ఉపయోగించినందుకు మాత్రమే అని, అలానే తనకు ఎప్పుడూ విమర్శలు స్వీకరించడానికి సిద్ధమని అతడికి రిప్లై ఇచ్చారు హరీష్. కాగా ఇటీవల రిలీజ్ అయిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ ఫస్ట్ గ్లింప్స్ కి అందరి నుండి మంచి రెస్పాన్స్ లభించిన విషయం తెల్సిందే. శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు.

## మరో భారీ యాక్షన్ సీక్వెన్స్ లో "ఎన్టీఆర్ 30".!




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా కోసం అందరికీ తెలిసిందే. మరి హాలీవుడ్ లెవెల్ యాక్షన్ సీక్వెన్స్ లతో గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్న ఈ చిత్రాన్ని శరవేగంగా కంప్లీట్ చేస్తున్నారు. ఇక లేటెస్ట్ గా ఈ సినిమాపై మరో అప్డేట్ తెలుస్తుంది. మేకర్స్ ఇప్పుడు ఎన్టీఆర్ సహా ఇతర ముఖ్య పాత్రలతో అయితే ఇంకో భారీ యాక్షన్ సీక్వెన్స్ ని ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది.దాదాపు రెండు వారాల మేర అయితే ఈ షూటింగ్ జరగనున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పటికే ఓ మాసివ్ సీక్వెన్స్ ని తెరకెక్కించగా ఇప్పుడు ఇంకో సీక్వెన్స్ ని తెరకెక్కిస్తున్నారట. ఇప్పటికీ ఈ సిన్మాలు యాక్షన్ సీక్వెన్స్ ల కోసం హాలీవుడ్ ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ బెన్నీ కేట్స్ ని స్పెషల్ గా తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## అక్కినేని ఫ్యామిలీకి మరో మనం పడాల్సిందే..!



అక్కినేని ఫ్యామిలీ హీరోలు బాక్సాఫీస్ హిట్ రేసులో వెనకపడ్డారు. నాగార్జున నుంచి అఖిల్ వరకు హిట్ ఫార్ములా మిస్ అయ్యారని అనిపిస్తుంది. అఖిల్ ఏజెంట్ డిజాస్టర్ కాగా నాగ చైతన్య కస్టడీ అయినా హిట్ కొడుతుంది అనుకుంటే అది కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల ఫ్యాన్స్ నిరాశ చెందారు. ఈ క్రమంలో అక్కినేని ఫ్యామిలీకి అర్జెంట్ గా ఒక హిట్టు సినిమా కథ కావాలని చెప్పుకుంటున్నారు. నాగార్జున నాగ చైతన్య అఖిల్ ముగ్గురు కలిసి ఆ సినిమాలో నటించాలని అంటున్నారు. అక్కినేని ఫ్యామిలీ అంతా కలిసి చేసిన సినిమా మనం. అలాంటి సినిమా మరోటి వస్తే ఈ టైం లో బాగుంటుందని చెప్పుకుంటున్నారు. విక్రం కుమార్ డైరెక్షన్ లో వచ్చిన మనం సినిమా ఏయన్నార్ చివరి సినిమాగా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. ఆ కథ కేవలం అక్కినేని ఫ్యామిలీ కోసమే అనేలా తీర్చిదిద్దారు. అయితే ఈమధ్య అక్కినేని ఫ్యామిలీ హీరోల సినిమాలన్నీ వరుసగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి.అందుకే మనం లాంటి సినిమాతో అక్కినేని హీరోలంతా కలిసి నటిస్తే ఈ ఫ్లాపుల నుంచి తప్పుకునే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఆల్రెడీ ఈ ఇయర్ మొదట్లోనే బంగార్రాజు సినిమాతో హిట్ అందుకున్నారు నాగార్జున నాగ చైతన్య.ప్రేక్షకులు తమ నుంచి ఆశిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాలే చేయాలి కానీ ప్రయోగాలు చేస్తే మాత్రం రిజల్ట్ ఇలానే ఉంటుంది. అందుకే మరోసారి అక్కినేని మనం చర్చల్లోకి వచ్చింది. మనం లాంటి సినిమా అంటే అలాంటి కథ అని కాదు కానీ ముగ్గురు అక్కినేని హీరోలు కలిసి చేసే ఫ్యామిలీ ఎంటర్టైనర్ వచ్చినా హిట్ ట్రాక్ ఎక్కే ఛాన్స్ ఉంటుందని అంటున్నారు. ఏజెంట్ తర్వాత అఖిల్ కస్టడీ తర్వాత నాగ చైతన్య తమ నెక్స్ట్ సినిమాలను త్వరలో ఎనౌన్స్ చేస్తారని తెలుస్తుంది. నాగార్జున మాత్రం ప్రసన్న కుమార్ ని డైరెక్టర్ గా పరిచయం చేస్తూ ఒక సినిమా చేస్తున్నారు. ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది.

## నాలుగు 100 మిలియన్ లతో ప్రభాస్ గ్లోబల్ రికార్డ్



రెబల్ స్టార్ ప్రభాస్ బాహుబలి సినిమా తర్వాత పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. బాహుబలి.. బాహుబలి 2 సినిమాల తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. అందుకు తగ్గట్లుగానే ఆయన సినిమాలు చేస్తున్నాడు. బాహుబలి 2 తర్వాత సాహో మరియు రాధే శ్యామ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.సాహో ఉత్తరాదిన ఆకట్టుకుంది... రాధే శ్యామ్ అక్కడ ఇక్కడ నిరాశ పరిచింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పర్చినా కూడా పాన్ ఇండియా రేంజ్ లో ప్రభాస్ కి ఉన్న స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోగా ప్రభాస్ ఎన్నో అరుదైన రికార్డులను సొంతం చేసుకుంటూనే ఉన్నాడు.తాజాగా ఆదిపురుష్ సినిమా యొక్క ట్రైలర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తక్కువ సమయంలోనే ప్రభాస్ ఆదిపురుష్ సినిమా అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ వ్యూస్ ను క్రాస్ చేసిన విషయం తెల్సిందే. ఆదిపురుష్ ఈ ఫీట్ సాధించడంతో ప్రభాస్ అరుదైన గ్లోబల్ రికార్డును నమోదు చేశాడు.ఇప్పటి వరకు ఏ ఇండియన్ స్టార్ గ్లోబల్ రేంజ్ లో ట్రైలర్స్ తో నాలుగు 100 మిలియన్ల వ్యూస్ ని దక్కించుకోలేకపోయారు. అది కేవలం ప్రభాస్ కి మాత్రమే దక్కింది. 100 మిలియన్ల వ్యూస్ ను సొంతం చేసుకున్న ఆదిపురుష్ సినిమా గ్లోబల్ రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

బాహుబలి 2 తర్వాత దూరం అయిన విజయాన్ని ప్రభాస్ కి ఆదిపురుష్ మళ్లీ దరి చేర్చే అవకాశాలు ఉన్నాయి అంటూ అభిమానులు చాలా నమ్మకంతో ఉన్నారు. హిందీ తో పాటు తెలుగు లో రూపొందిన ఈ సినిమా వెయ్యి కోట్ల వసూళ్ల టార్గెట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరి ఆ స్థాయిలో వసూళ్లు సాధించేనా చూడాలి.

## ఇంటికొచ్చి బోరున ఏడ్చేసిన సీతమ్మ!



బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ టాలీవుడ్ కి సుపరిచితమే. -వన్.నేనొక్కడినే-దోచేయ్ లాంటి సినిమాల్లో నటించిన అమ్మడు అటుపై ఇక్కడంత యాక్టివ్ గా సినిమాలు చేయలేదు. దీంతో బాలీవుడ్ కి వెళ్లిపోయి అక్కడ స్థిరపడింది. లక్కీగా అక్కడ పరిశ్రమ బాగానే ప్రోత్సహించింది. ఆ ఛాన్స్ లతోనే నేడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన సీతమ్మ పాత్రలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది. ఆదిపురుష్ లో సీతమ్మ పాత్రలో మెప్పించబోతుంది. ఇప్పటికే విడుదలైన ఆ పాత్ర లుక్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. సీతమ్మ పాత్ర వంద శాతం న్యాయం చేస్తుందని డార్లింగ్ అభిమానులు కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఇక బాలీవుడ్ లో మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ బిజీ హీరోయిన్ గా వెలిగిపోతుంది. అయినా కెరీర్ ఆరంభంలో ఎదురైన చేదు జ్ఞాపకాలు ఎప్పటికీ చేదుగానే ఉంటాయి. తాజాగా అలాంటి అనుభవాన్ని అమ్మడు అభిమానులతో పంచుకుంది. తొలిసారి ఫోటో షూట్ లో పాల్గొన్నప్పుడు కాళ్లు చేతులు ఒణికిపోయాయి. ఆ రోజు ఇప్పటికీ గుర్తుంది. ఆ క్షణాలు ఎప్పటికీ మర్చిపోలేను.కెమెరా ముందుకెళ్లగానే ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యాను. నాలో అభద్రతా భావమే అలా చేయించింది. దీంతో ఇంటికొచ్చి బోరున ఏడ్చేసాను. షూట్ లో బాగా చేసానా? లేదా? తప్పులు ఏమైనా చేసానా? నావల్ల తెలిసో తెలియక ఏదైనా తప్పు జరిగిందా? అని అనసవరంగా ఆందోళన చెందాను. దీంతో ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. ఇంటికొచ్చి రూమ్ లో ఏడ్చి ఏడ్చి పడుకున్నాను. ఆ తర్వాత నెమ్మదిగా రకమైన అనుభవాలు ఎదురయ్యే సరికి ఎలా అలవాటు చేసుకోవాలో నేర్చుకున్నాను. అప్పుడే అర్థమైంది. విజయాల కంటే అపజయాలు ఎన్నో విషయాలు నేర్పిస్తాయి. తప్పుల నుంచి ఎక్కువ విషయాలు తెలుసుకున్నాను. మళ్లీ అలాంటి తప్పులు పునరావృతం కాకుండా..తప్పు జరిగినా ఎలా సరి దిద్దుకోవాలి? అన్నది తెలిసొచ్చింది. ఒకవేళ అలాంటి తప్పిదాలే దొర్లకపోయి ఉన్నా? ఎదుటవారు చెప్పకపోయినా మళ్లీ మళ్లీ రిపీట్ అయ్యేవి.

## పవన్ మాస్ గ్లింప్స్ పై చెర్రీ సూపర్ పోస్ట్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ లీల హీరోయిన్ గా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్" కోసం తెలిసిందే. కేవలం కొన్ని రోజుల షూటింగ్ లోనే పవర్ ఫుల్ గ్లింప్స్ ని మేకర్స్ రెడీ చేసి రిలీజ్ చేయగా దీనికి మాసివ్ రెస్పాన్స్ అయితే వచ్చింది. ఇక ఈ వీడియోకి టాలీవుడ్ ప్రముఖులు నుంచి కూడా అదిరే రెస్పాన్స్ రాగా ఇప్పుడు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అయితే ఇప్పుడు సూపర్ పోస్ట్ పెట్టడం వైరల్ గా మారింది. ఈ మాస్ గ్లింప్స్ నాకు విపరీతంగా నచ్చేసింది అని ఈ మాసివ్ ఎంటర్టైనర్ ని థియేటర్స్ లో చూడడానికి ఆగలేకపోతున్నానని పోస్ట్ చేసాడు. దీనితో ఈ ఉదయం చరణ్ నుంచి ఈ సడెన్ క్రేజీ పోస్ట్ అయితే మెగా ఫ్యాన్స్ కి ఓ రేంజ్ లో హైప్ ని ఇచ్చింది. ఇక చరణ్ అయితే ప్రస్తుతం మావెరిక్ దర్శకుడు శంకర్ తో "గేమ్ చేంజర్" అనే భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో బిజీగా ఉన్నాడు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989